

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 12, అక్టోబర్ 2024 | 16 పేజీలు


## చెడుపై విజయానికి చిహ్నం విజయదశమి

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



ప్రభాతవార్త ప్రతినిధి- జయశంకర్ భూపాలపల్లి

చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా విజయదశమి పండుగను నిర్వహించుకుంటామని జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు.

8లో..

# నేడు దసరా

## ఆధర్మంపై ధర్మం సాధించిన విజయం



**ప్రభాతవార్త, వరంగల్ బ్యూరో:** అసత్యంపై సత్యం సాధించిన విజయం... ఆధర్మంపై ధర్మం సాధించిన విజయం.. చెడుపై మంచి సాధించిన విజయానికి విజయదశమి పర్వదినాన్ని జరుపుకుంటారు. దసరా హిందువుల ముఖ్యమైన పండుగ. ఆశ్వయుజ శుద్ద పాడ్యమి నుండి ఆశ్వయుజ శుద్ధ నవమి వరకు తొమ్మిది రోజులు దేవి నవరాత్రులు పదవ రోజు విజయదశమి కలసి దసరా అంటారు. ఇది ముఖ్యంగా శక్తి ఆరాధనకు ప్రాధ్యాన్యత ఇచ్చే పండుగా ఈ పండుగాను నవరాత్రి, శరన్నవరాత్రి అని అంటారు. శరదృతువు ఆరంభంలో వచ్చే పండుగ కనుక ఈ పేరు వచ్చింది. కొందరు ఈ పండుగకు మొదటి మూడు రోజులు పార్వతీదేవికి ,తరువాతి మూడు రోజులు లక్ష్మీదేవికి, తరువాతి మూడురోజులు సరస్వతీ దేవికి పూజలు నిర్వహిస్తారు. ముఖ్యంగా శాక్తేయులు దీని ఆచరిస్తారు. బొమ్మల కొలువు పెట్టడం అనవాయితీ. ఆలయాలలో అమ్మ వారికి ఒక్కొ రోజు ఒక్కొ అలంకరం చేస్తారు. పదవ రోజు పార్వేటు ను ఘనంగా నిర్వహిస్తారు.

2లో..

### పేద పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడమే

# ప్రభుత్వ లక్ష్యం

ములుగు, అక్టోబర్ 11, ప్రభాతవార్త : విద్యా వ్యవస్థను మెరుగుపరిచి, అసమానతలను రూపుమాపడమే ప్రభుత్వ లక్ష్యమని, దేశంలో ఎక్కడ లేని విధంగా ఇంటర్నేషనల్ స్థాయిలో విద్యార్థులకు విద్యా బోధన చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) అన్నారు.



2లో..

### నిరుద్యోగులకు నైపుణ్యంపై శిక్షణ తరగతులు

### ఇంచర్లలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటేడ్ రెసిడెన్షియల్

### పాఠశాల భవన నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన

### రాష్ట్రస్థాయి ఫొటోగ్రఫి, షార్ట్‌ఫిల్మ్ పోటీలకు ఆహ్వానం

8వ పేజీలో







# పేద పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం



మొదటి పేజీ తరువాయి...

ములుగు మండలం ఇంచర్ల గ్రామంలో అంతర్జాతీయ ప్రమాణాలతో పేద విద్యార్థుతలకు ఉచితంగా విద్య అందించడానికి ప్రజా ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మకమైన నిర్ణయంలో భాగంగా మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఐటిడిఏ పీఓ చిత్ర మిశ్రాలతో కలిసి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన, భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను పటిష్టపరిచేందుకు సమీకృత గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో అంతర్జాతీయ ప్రమాణాలతో పాఠశాల నిర్మాణాలు చేపట్టనున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అత్యాధునికంగా నిర్మించే సమీకృత గురుకుల పాఠశాలలో నిర్మాణాలు చేపట్టున్నట్లు ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అత్యాధునికంగా నిర్మించే సమీకృత గురుకుల పాఠశాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు ఒకే ఆవరణలో బోధన చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి నేతృత్వంలో మొదటి దఫా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఏర్పాటు చేయడానికి నిర్ణయించి ములుగు నియోజకవర్గానికి నూతన పాఠశాల ఏర్పాటుకు నిధులు మంజూరు చేసిందని అన్నారు. అన్ని కులాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు ఒకేచోట విద్యను అభ్యసించడంతో పాటు క్రీడల్లో ఉన్నత స్థాయి ఎదగడానికి క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ఈ పాఠశాలల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పిల్లలందరూ కులమతాలకు అతీతంగా చదువుకోవచ్చునని తెలిపారు. ఈ పాఠశాలల్లో చదువుతో పాటు అన్ని వసతులు ఉంటాయని, ప్లే గ్రౌండ్స్ ఏర్పాటు చేస్తున్నామని, క్రీడల వల్ల మానసికంగా విద్యార్థులు ఎదుగుతారని చెప్పారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల శంకుస్థాపనతో తెలంగాణకు ఒక రోజు ముందుగానే దసరా పండుగ వచ్చిందని అన్నారు. ములుగు జిల్లాలో 25 ఎరాల్లో నిర్మాణాలు చేపట్టి ప్రతి తరగతిలో డిజిటల్ స్మార్ట్ బోర్డులు, కంప్యూటర్ సెంటర్‌లు, లైబ్రరీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కుల, మత, వర్గ అంతరాలు లేని విద్యా సౌధంలో క్రీడలను ప్రోత్సహించేలా క్రికెట్, ఫుట్ బాల్, టెన్నిస్ కోర్టులను ఏర్పాటు చేసి విద్యార్థులను విద్యతో పాటు క్రీడల్లో రాణించేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు. గత పది సంవత్సరాల కాలంలో డీఎస్సీ పరీక్షలు నిర్వహించకుండా గత పాలకులు నిర్లక్ష్యం వహించారని పది నెలల కాలంలోనే చరిత్రలో ఎక్కడ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిందని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు తరగతుల్లోనే ఉంటుందని, విద్యార్థినీ విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో రానున్న రోజుల్లో నైపుణ్యం శిక్షణ కేంద్రం ఏర్పాటు తో పాటు ములుగు జిల్లా కేంద్రంలో బస్టాండ్ నిర్మాణం, ఏటూరునాగారం మండల కేంద్రంలో బస్ డిపో ఏర్పాటు చేయబోతున్నామని అన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన మెడికల్ కళాశాల, గిరిజన యూనివర్సిటీని మంత్రులతో ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. నూతనంగా ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవన నిర్మాణ పనులను సంవత్సరంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. గిరిజన విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవడానికి ప్రత్యేక దృష్టి సారించామని వివరించారు. అంతకు ముందు ములుగు మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో షెల్ ఇన్ఫోర్టెక్ సౌజన్యంతో 100 మందికి దసరా స్పెషల్ రేషన్ కిట్స్, 100 దుప్పట్లను మంత్రి కలెక్టర్ తో కలిసి నిరుపేదలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ములుగు ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి కొమురయ్య, ఎంపీడీఓ రామక్రిష్ణ, తహసీల్దార్, ఏంపీఓ, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు దసరా

మొదటి పేజీ తరువాయి...

దసరా పండుగాను విజయదశమి నాడు జరుపుతారు.తెలుగు ప్రజలు దసరాను పది రోజులు జరుపుతారు.ముందు నవరాత్రులు దుర్గా పూజలు చేస్తారు.తెలంగాణలో ఈ తొమ్మిది రోజులు అమావాస్య నుంచి నవమి వరకు బతుకమ్మ ఆడుతారు.విజయదశమి రోజున చరిత్ర ప్రకారం రాముడు రావణునిపై గెలిచిన సందర్భమే కాక పాండవులు వానవాసం వెళ్ళుతూ జమ్మి చెట్టుపై తమ ఆయుధాలను తిరిగి తీసిన రోజు .ఈ సందర్భంగా రావణ వధ,జమ్మి ఆకుల పూజ చేయడం రీవాజు.జగన్మాత అయిన దుర్గాదేవి మహిషాసురుడనే రాక్షసునితో 9 రాత్రులు యుద్ధం చేసి అతనిని వధించి జయాన్ని పొందిన సందర్భంగా పదవ రోజు ప్రజలంతా సంతోషంతో పండుగ జరుపుకున్నారు ,అదే విజయ దశమి.శమీచెట్టు కు పూజ దసరా రోజు విశేషంగా జమ్మి చెట్టును పూజించడం లక్ష్మి ప్రదమని పురాణలు చెబుతున్నాయి.శమీ వృక్షం సువర్ణ వర్షం కురిపిస్తుందని శాస్త్రం చెబుతుంది.విజయదశమి రోజున పూజలు అందుకున్న జమ్మి చెట్టు ఆకులను ఇంటోని పూజల స్థలంలో ధనస్థలం ,నగదు పెట్టల్లో ఉంచుతారు.పరమ శివునికి ,జగన్మాత దుర్గా దేవికి ,సిద్ది ప్రదాత వినాయకునికి శమీ పత్రి సమర్పించే ఆచారం ఆనాదిగా వస్తుంది.పూర్వం జమ్మి చెట్టు కాడల రాపిడి ద్వారా సృష్టించిన అగ్నితోనే యజ్ఞ యాగాదుల క్రతువులు నిర్వహించే వారు .ఇవాల్టికి దేశంలోని వివిధ ప్రాంతాల్లో శమీ వృక్షంలో అగ్ని ఉంటుందనే విశ్వాసం ఏర్పాడింది.శమీ అంటే పాపాల్ని నశింపజేస్తుందని భక్తుల నమ్మకం.

# నేడు స్తంభాద్రి కొండపై విజయదశమి వేడుకలు

**- ఉత్సవాలకు ముస్తాబైన జమ్మి బండ పారువేట స్థలం**

**-నేడు రావణాసుర దహనం**

***ఖమ్మం కల్చరల్,అక్టోబర్11 ప్రభాతవార్త:***

ఆశ్వయుజ శుద్ధ దశమి శనివారం దసరా పండుగను ఘనంగా నిర్వహించుకునేందుకు జిల్లా ప్రజలు సిద్ధమయ్యారు.దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చివరిరోజైన దసరా ఉత్సవం ప్రత్యేకమైంది. ఈ ఉత్సవాలకు జిల్లాలో ఎంతో ప్రాముఖ్యం ఉంది. జిల్లా కేంద్రంలోని లక్ష్మినర్సింహాస్వామి ఆలయంలో దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నారు. దసరా రోజున సతీసమేతడైన స్తంభాద్రి నర్సింహాస్వామికి పూజలు నిర్వహించిన అనంతరం చేసే శమీ పూజకు ఎంతో ప్రత్యేకత ఉంది. దసరా ఉత్సవాలకు హైందవ ఆలయాలన్నీ సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. ఖమ్మం, భద్రాచలం,కొత్తగూడెం, పాల్వంచ,ఇల్లందు,సత్తుపల్లి మణుగూరు,మధిర నగరాలతో పాటు వాడవాడలా దసరా వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు.

**శ్రీదుర్గాదేవిగా అమ్మవారి దర్శనం..**

శ్రీస్తంభాద్రి లక్ష్మినరసింహస్వామి దేవస్థానం భక్తబృందం ఆధ్వర్యంలో గత 29 నుంచి జమ్మిబండ పారువేట స్థలంలో ప్రత్యేక వేదికపై నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ మేరకు విజయదశమి పర్వదినాన మహిషాసురమర్ధినిదేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈ స్థలంలో శ్రీ స్తంభాద్రి లక్ష్మినరసింహస్వామిని దర్శించుకునేందుకు గల ప్రత్యేక వేదికను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. జమ్మిబండ విద్యుత్‌దీపాలు, రంగులతో దేదీప్యమానంగా వెలుగొందుతుంది. జాతరను తలపించే విధంగా అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి ఇక్కడి స్వామి, అమ్మవారిని దర్శించుకుని, శమీపూజ చేయనున్నారు. ఈ పండుగ నాడు జమ్మిబండ ప్రాంతమంతా భక్తులతో కిటకిటలాడుతుంది. జిల్లా అధికారులు,ప్రజా ప్రతినిధులు, అధిక స ంఖ్యలో భక్తులు నేడు జమ్మిబండ వద్ద జరుగు దసరా ఉత్సవంలో పాల్గొననున్నారు.

**స్తంభాద్రి ఆలయం ముస్తాబు....**

జిల్లాలోఎంతో ప్రసిద్ధికెక్కిన నగరంలోని స్తంభాద్రి ఆలయం దసరా ఉత్సవాలకు సుందరంగా ముస్తాబయింది. క్రీ.శ 591లో వెల్మారెడ్డి రాజులు స్తంభాద్రి లక్ష్మినర్సింహాస్వామి ఆలయం నిర్మించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రతియేట ఇక్కడ దసరా ఉత్సవాలు అంగరంగవైభవంగా జరుగుతున్నాయి. గుట్టపై వెలసిన లక్ష్మినర్సింహాస్వామిని దర్శించుకునేందుకు భక్తులు ఇక్కడ పండగ నాడు బారులు తీరుతారు. గుట్టపై వెలసిన స్వామి వారిని దర్శించుకోవటానికి వీలుకాని నేపథ్యంలో ప్రత్యామ్నాయ వేదికగా జమ్మిబండను ఎంచుకున్నారు.

**నేడు రావణాసుర దహనం**

దసరా సందర్భంగా స్థానిక జమ్మిబండ వద్ద 'రావణాసుర వధ' కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు స్తంభాద్రి ఉత్సవ సమితి అధ్యక్షులు వినోద్‌లాహోటి శుక్రవారం నాడిక్కడ తెలిపారు. విజయదశమి రోజున నగరంలోని జమ్మిబండపై 45అడుగుల రావణాసుర విగ్రహాన్ని ఏర్పాటు చేసి ముఖ్య అతిథులతో దహన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు,మేయర్ పి.నీరజ,తదితరులు పాల్గొంటారని తెలిపారు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యార్ధులకు బోధన

**రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల, గృహ నిర్మాణశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**

**రూ.657కోట్లతో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన**

**క్రీడలను ప్రోత్సహించేలా విద్యార్ధులకు అవసరమైన సదుపాయాలు కల్పన**

**విద్యతో పాటు నైపుణ్యాల పెంపుదలకు ప్రాధాన్యత**

**ఖమ్మం రూరల్ మండల పొన్నెకల్ వద్ద యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్**

**పాఠశాల పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి**

***ఖమ్మం రూరల్, అక్టోబర్ 11, ప్రభాతవార్త:***

జిల్లాలోని బడుగు, బలహీన వర్గాల విద్యార్ధులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించేందుకు ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాల,గృహ నిర్మాణశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ వద్ద చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నాయకత్వంలో శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా 28 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లకు శంకుస్థాపనలు చేసుకుంటున్నామని పాలేరు నియోజకవర్గంలోని ముందుగా నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందన్నారు. విద్య,వైద్యం పట్ల ప్రభుత్వం చిత్తశుద్దితో పనిచేస్తుందన్నారు. విద్య పట్ల గడిచిన 10నెలలకాలంలో పేదలకు మంచి చేయాలని ఉద్దేశ్యంతో చేసిన పనిని గమనించాలన్నారు. రూ.657కోట్లు ఖర్చు చేసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన చేశామన్నారు. గడిచిన 10ఏళ్లలో పెండింగ్‌లో ఉన్న 22వేల టీచర్ల పదోన్నతులు, 34వేల టీచర్ల బదిలీల ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేశామని, మెగా డిఎస్సీ ద్వారా 11వేల 6పోస్టులు రికార్డు సమయంలో భర్తీ చేశామన్నారు. పేద ప్రజల పిల్లలు కూడా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్య అందుకునే దిశగా 125 నుంచి 150 ఓట్లు ఖర్చు చేసి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నామని, నేడు మొదటి విడతలో 28 పాఠశాలలకు శంకుస్థాపన చేస్తున్నామని, భవిష్యత్తులో ప్రతి ఆసెంబ్లీ నియోజకవర్గంలో ఇటువంటి పాఠశాలల నిర్మాణం జరుగుతుందన్నారు. విద్యతో పాటు క్రీడలను ప్రోత్సహించేలా విద్యార్ధులకు అవసరమైన సదుపాయాలను ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో కల్పించడం జరుగుతుందన్నారు. 25 ఎకరాల విస్తీర్ణంలో క్రికెట్, ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్, టెన్నిస్ వంటి క్రీడలు ఆడేందుకు వీలుగా అవసరమైన మైదానాలు, కోర్టులు ఏర్పాటు చేస్తామన్నారు. సుమారు 2750 నుంచి 3వేల మంది విద్యార్ధులు ఉండే విధంగా వసతి సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో ఉన్న వసతుల కంటే 100 రెట్టు మెరుగ్గా మన ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్తలో ఉంటాయని ఆర్ధిక ఇబ్బందులు ఉన్నప్పటికి విద్య పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధితో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. విద్యతో పాటు యువతకు అభిరుచి ఉన్న రంగాల్లో అవసరమైన నైపుణ్యాలను అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటి ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆనంద్ మహేంద్ర ఛైర్మన్‌గా ఏర్పాటు చేసిందని, దీని భవన నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి ఫోర్త్ సిటీలో శంకుస్థాపన చేశారని, ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థలో కూడా శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న 65 ప్రభుత్వ ఐటిఐలను టాటా కంపెనీతో టై అప్ చేసి ప్రభుత్వ వాటా 300కోట్లు, ప్రైవేట్ రంగం నుంచి 2400 పైగా కోట్లు కేటాయించి వాటిని అడ్వాన్స్ ట్రైనింగ్ కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నామని, వీటిలో శిక్షణ తర్వాత విద్యార్ధులకు నేరుగా టాటా, అపోలో వంటి ప్రముఖ ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగాలు లభించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జాతీయ విద్యా కమీషన్ నూతన పాలసీ ప్రకారం క్లాస్ రూమ్ సైజు, ల్యాబ్ సైజు పాటిస్తూ భవన నిర్మాణాలు జరిగేలా చూడాలని ఎంపీ కలెక్టర్‌కు సూచించారు. విద్యార్ధులు చాలా మంది ఖమ్మం, వరంగల్, అదిలాబాద్ నుంచి హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌కు చదువుకునేందకు వస్తారని, ఇటువంటి పాఠశాలను నిర్మించడం ద్వారా ఆ అవసరం రాదన్నారు. మనం నిర్మించే పాఠశాలలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శవంతం కావాలని ఎంపీ ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ ఖమ్మంజిల్లాకు ఈరోజు చారిత్రాత్మక రోజు అవుతుందని, ఏకులం,ఏ వర్గం వారైన మన పిల్లలకు మంచి విద్యను అందించాలని కోరుకుంటామని, అదే ఆలోచనతో ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీ అన్ని వర్గాల వారికి రెసిడెన్షియల్ సౌకర్యాలు ఒకే చోట కల్పిస్తూ నాణ్యమైన విద్య అందించేందుకు అద్భుతమైన మౌళిక వసతులతో సౌకర్యవంతమైన భవనాలు నిర్మిస్తుందన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ద్వారా 3వేలకు పైగా విద్యార్ధులు విద్యఅభ్యసిస్తారని తెలిపారు. మంత్రి ఆదేశాల మేరకు సివిల్ పనులు నాణ్యతతో పూర్తిచేసి విద్యార్ధులకు వేగవంతంగా అందుబాటులోకి తీసుకొని వస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్, రాయల నాగేశ్వరరావు, డిఆర్డివో సన్యాసయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ, అర్‌అండ్‌బి ఎస్ఇ హేమలత, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి కె.సత్యనారాయణ, ఖమ్మం ఆర్డీవో జి.గణేష్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్ హరినాథ్‌బాబు, ఖమ్మం రూరల్ మండలం తహశీల్దార్ రాంప్రసాద్,అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మరాయుడు యువజన సంఘం అధ్యక్షునిగా మేడి సతీష్

ఖానాపురం, అక్టోబర్ 11, ప్రభాతవార్త



ధర్మరావుపేటలోని బాలుతండాలో ధర్మరాయుడు యువజన సంఘంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా మేడి సతీష్, ప్రధాన కార్యదర్శిగా కదిరే రామును సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొత్తగా ఏర్పడిన గ్రామ పంచాయితీ కోసం యువజన సంఘం తరుపున గ్రామానికి సహాయ సహకారాలు అందస్తామని అధ్యక్షులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులుగా కదిరే రజినీకాంత్, సహాయ కార్యదర్శిగా మేడి రాకేష్, కోశాధికారిగా మేడి వీరస్వామి, ముఖ్య కమిటీ సభ్యులుగా కదిరే లక్ష్మణ్, మేడి రాజేష్, కదిరే కరుణాకర్, పెండ్లి నాగరాజు, తోటకూరి రాజు, మామిడాల రాజు, మేడి శ్రీను, మేడి రామరాజు, పెండ్లి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ కొలువులు సాధించిన వారికి ఘన సన్మానం

చెన్నారావుపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త



నూతనంగా ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన వారికి శుక్రవారం మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ఘనంగా సన్మాన కార్యక్రమం చేపట్టారు. ఉద్యోగ వ్యాపార వ్యవసాయదారుల సంఘం వ్యవస్థాపకులు పులి దేవేందర్ ముదిరాజ్ నిర్వహణలో అభినందన సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి నూతన ఉపాధ్యయులను వారి తల్లిదండ్రులను గ్రామపంచాయతీ ఆవరణంలో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అథులుగా వివేకనంద కళాశాల ప్రిన్సిపాల్ మోటూరి కొమురయ్య, తెలంగాణ నేత్ర అవయవ దాతల సంఘ అధ్యక్షులు కోన్‌రెడ్డి మల్లారెడ్డి, ఉడుగుల రాజమౌళి, మాజీ సర్పంచ్ పార్వతి, వెంకటేశ్వర్లు, వెంకట్‌రాములు, గుబ్బల మహేందర్‌రెడ్డి, అబ్దుల్ కలాం, ఫౌండేషన్ సభ్యులు పరికి మధూకర్, మాడుగుల కుమారస్వామి, చిలపాక స్వామి తదితరులు పాల్గొన్నారు. అనంతరం పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా విద్యాదానం గొప్పదని ఈ ఎనిమిఇది మంది నూతన ఉపాధ్యాయులు నిరుపేద పిల్లలకు విద్యను దానం చేసి గ్రామ అభివృద్ధికి పాటుపడాలని అట్టడుగు స్థాయి నుంచి వచ్చిన మీరంతా ఇంకా ఉన్నత స్థానంలో ఉండాలని ఉన్న ఉరుకు కన్న తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో అందె వెంకట్‌రాములు, బొమ్మల మహేందర్‌రెడ్డి, సృజన్‌రెడ్డి, సురేష్, కిరణ్, మనోజ్, ఎండి. అబ్దుల్, షరీఫ్‌లతో పాటు తల్లిదండ్రులు మెరుగు బాబు, పూలమ్మ, సంగెం కుమారస్వామి, జ్యోతి, పులిచేరు బిక్షపతి, భారతమ్మ, బోదె జీవన్‌రెడ్డి, రుద్రమదేవి, పల్లకొండ రవీందర్, భాగ్య, కుక్కల వేణు, చిలపాక స్వామి, అనితలతో పాటు వట్టె రవికిరణ్‌రెడ్డి, గుడ్డెపల్లి కరుణాకర్, వట్టే శ్రీనివాస్, కరుణాకర్ పాల్గొన్నారు.

## బతుకమ్మ విగ్రహాన్ని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

దుగ్గొండి, అక్టోబర్ 11, ప్రభాతవార్త



మండల ంలోని మైసంపల్లి గ్రామంలో బతుకమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన నేపథ్యంలో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఇలాంటి పనులు చేయడం సరికాదన్నారు. గ్రామంలో రౌడీ సంస్కృతి మళ్లి మొదలవుతుందన్నారు. మన సంస్కృతికి సాంప్రదాయానికి ప్రతీక అయిన బతుకమ్మ విగ్రహాలను కూల్చడం మైసంపల్లి గ్రామంలో జరిగింది. దీనిపై పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, నర్సంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిళి, మాజీ సర్పంచ్ రేవూరి సురేందర్‌రెడ్డి, నగేష్, మేర్గు రాంబాబు, శంకేషి కమలాకర్, కామిశెట్టి ప్రశాంత్, బొమ్మగాని వెంకటేశ్వర్లు, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ నుండి సస్పెండ్ ఎందుకు చేశారో చెప్పాలి

**-ఏకపక్ష నిర్ణయంతో పార్టీకే నష్టం**

**-రాజుగౌడ్**

నల్లబెల్లి, అక్టోబర్ 11, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ నుండి తనను ఎందుకు సస్పెండ్ చేశారో తాను చేసిన తప్పేంటో తెలియజేయాలని ఇటీవల పార్టీ నుండి బహిష్కరణకు గురైన మేడిపల్లి రాజుగౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనను కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరించడంతో పాటు ఏకపక్ష నిర్ణయం తీసుకోవడం పార్టీకి తీరని నష్టమని ఇలా తనపై తప్పుడు సమాచారాన్ని ఇచ్చి నియంతృత్వంతో అధికారం పొందలేరని రాజుగౌడ్ పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గెలుపు కోసం పనిచేసిన తనను నిర్లక్ష్యంగా తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తన వివరణ తీసుకోకుండా పార్టీ నుండి బహిష్కరించడం బాదాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ నియమాలను ఎన్నడు ఉల్లంఘించ లేదని, మండల పార్టీతో పాటు గ్రామ పార్టీ కమిటికి తెలియకుండా ఎటువంటి కార్యక్రమాలు చేయలేదని ఆయన పేర్కొన్నారు. తాను గతంలో, ప్రస్తుతం ఎవరి దగ్గర ప్రభుత్వ పనులు చేసిపెడుతానని డబ్బులు వసూలు చేయడంలాంటి పనులు చేయలేదని ఆదేవిధంగాప్రభుత్వ పథకాలలో అవకాశం కల్పిస్తానని ఎవరికి మాయమాటలు చెప్పలేదని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో సామాన్య కార్యకర్తగా ఉంటూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలే తప్పా ఉద్యోగాల పేరుతో డబ్బుల వసూళ్లకు పాల్పడలేదన్నారు. రైతుల వద్ద మామమాటలు చెప్పి ధాన్యం కొనుగోలు చేసి డబ్బులు ఇవ్వకుండా అన్నదాతలను ఇబ్బంది పెట్టడం లాంటి పనులకు పాల్పడలేదని ఆయన గుర్తు చేశారు. తనపై గ్రామంలో మండలంలో ఏ ఒక్క వ్యక్తి అయినా పార్టీ పెద్దలకు ఏ ఒక్క ఫిర్యాదు చేయలేదని ఆయన పేర్కొన్నారు. పార్టీలో తనకున్న మంచిపేరును చెడగొట్టాలనే ఉద్దేశంతోనే మండల కమిటితో పాటు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి కొంత మంది తనపై కావాలనే మాయమాటలు చెప్పి తప్పుదోవ పట్టించారని ఆయన స్పష్టం చేశారు. ఈ సమస్యపై త్వరలోనే ఎమ్మెల్యేతో పాటు హైకమాండ్ దృష్టికి తీసుకెళుతానని ఆయన పేర్కొన్నారు. ఇలా పార్టీలో అంతర్గత కలహాలు సృష్టించి పార్టీని విచ్చిన్నం చేసే ప్రయత్నాలు చేస్తున్న వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన ఎమ్మెల్యే దొంతిని కోరారు. ఈ సమావేశంలో పార్టీ కార్యకర్తలు, గాదెగోని రమేష్, వైనాల మధు, కోయల వీరన్న, మేడిపల్లి ఐలయ్య, పొడేటి కిరణ్, చుక్క సాంబయ్య, శ్రీధర్, పవన్, ఇంద్రు, వినయ్, ప్రశాంత్, లక్ష్మణ్, బాను, తదితరులు ఉన్నారు.

## రక్షణ కిట్లను అందించిన ఎమ్మెల్యే

చెన్నారావుపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త



ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చేతుల మీదుగా గీత కార్మికులకు రక్షణకవచ కిట్లను శుక్రవారం అందుకున్నారు. గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ నేపథ్యంలో తొలివిడతగా వచ్చినటువంటి కిట్లను క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గీత కార్మికులకు అందించారు. మండలంలోని చెన్నారావుపేటలో నలుగురు జల్లిలో నలుగురు ఉప్పరపల్లిలో ముగ్గురు చొప్పున గీత కార్మికులు అందుకున్నారు. రానున్న రోజుల్లో మిగతా గ్రామాల్లో గీత కార్మికులకు కిట్లు అందగా, కాగా కిట్లు అందుకున్న గీత కార్మికులు సంతోషం వ్యక్తం చేసి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు జోరు వీరయ్య, డైరెక్టర్లు, మాచర్ల ఎల్లగౌడ్, సంకటి చంద్రమౌళి, ముంజ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## నాటి పాఠశాల మిత్రులచే సన్మానం

చెన్నారావుపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త



మండల కేంద్రం చెన్నారావుపేటలో నూతనంగా ఉపాధ్యాయ కొలువు సాధించిన హంస రామకృష్ణను నాటి పాఠశాల మిత్రులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. గ్రామానికి చెందిన రామకృష్ణ ఇటీవల విడుదలైన డీఎస్సీ ఫలితాల్లో స్కూల్ అసిస్టెంట్‌గా ఉద్యోగం సాధించారు. ఈ మేరకు స్థానిక జాగృతి విద్యానికేతన్ పాఠశాల చిన్ననాటి మిత్రులు, మిలీనియం ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జాగృతి ప్రిన్సిపాల్ ఈగ సత్యనారాయణ పాల్గొనగా ఇందులో మహమ్మద్ రఫీ, నాంపల్లి కృష్ణమోహన్, కాసుల రవికుమార్, అడుప బాలకృష్ణ, దొంతి సంతోష్, గోపు మధుకర్, మంద రమేష్, పింగళి అశోక్, విజేందర్, సునీల్, కృష్ణమోహన్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి పరామర్శ

దుగ్గొండి, అక్టోబర్ 11, ప్రభాతవార్త



మండలంలోని తొగర్రాయి గ్రామానికి చెందిన గద్దల చిన్న కొమురయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. మృతుని కుమారుడు గద్దల అశోక్ కుటుంబాన్ని తాడు రాష్ట్ర అడ్వయిజ్ బోర్డు మెంబర్ ఎన్ఆర్ఐ శానబోయిన రాజ్‌కుమార్ ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య శుక్రవారం పరామర్శించి ఓదార్చారు. మృతుడు ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో తాడు మండల గౌరవ సలహాదారుడు మాజీ సర్పంచ్ మోడెం విద్యాసాగర్, బిఆర్ఎస్ నాయకులు యార శ్రీనివాస్, తాడు మండల అధ్యక్షుడు బూర రామకృష్ణగౌడ్, తాడు నాయకులు తెప్ప శంకర్, మోహన్‌రావు, హన్మకొండ బాబు, సింగనబోయిన అనిల్, చిలువేరు సుమన్, మామిడిపల్లి మహేష్, చిలువేరు సుమన్, కంత్రి అనిల్, చిలువేరు అఖిల్, కన్నం వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన గనులు

**- మణుగూరు శాఖా గ్రంథాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం**

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 11 :



గ్రంథాలయాలు విజ్ఞాన గనులని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ఆవరణంలో నూతనంగా నిర్మించిన మణుగూరు శాఖా గ్రంథాలయాన్ని ప్రారంభించి మాట్లాడారు. గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను విద్యార్థులు, యువకులు చదువడం ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చునన్నారు. అన్ని పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలు గ్రంథాలయంలో ఉన్నాయని, ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత వినియోగించుకోవాలన్నారు. అనంతరం గ్రంథాలయం ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహశీల్దార్ వి.రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ ఉమా మహేశ్వరరావు, ఎంపీవో వెంకటేశ్వర్లు, లైబ్రేరియన్ గీత, మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విజయీభవ..!!



**- చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతం దసరా పర్వదినం..**
**- జమ్మి చెట్టు.. శమీ వృక్షానికి పూజలు చేయడం మన సంప్రదాయం**
**- రావణ సంహారానికి ముస్తాబైన మైదానాలు**
**- నేడు దసరా పండుగ..**

*కొత్తగూడెం, అక్టోబర్ 11 - ప్రభాతవార్త:*

చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతం దసరా పర్వదినం... హిందూ బంధువులకు అత్యంత ప్రతీ పాత్రమైన విజయదశమి పండుగను బుధవారం జరుపుకోనున్నారు. దేవతా ముహుర్తంగా భావించే విజయదశమి రోజున ఏ పని ప్రారంభించినా విజయం తథధ్యం అనే నానుడి ఉంది. దసరా రోజున జమ్మి చెట్టు శమీ వృక్షానికి పూజలు చేయడం సంప్రదాయంగా వస్తోంది. పాలపిట్టను దర్శించుకుంటే శుభం జరుగుతుందని భావిస్తారు. ఆయుధ పూజ, వాహన పూజలు చేయనున్నారు. రావణ సంహారానికి భద్రాద్రి కొత్తగూడెం జిఆల్ల వ్యాప్తంగా మైదానాలు సిద్దం అయ్యాయి.

చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతం దసరా పర్వదినం. హిందూ బంధువులకు అత్యంత ప్రతీపాత్రమైన విజయదశమి పండుగను శనివారం జరుపుకోనున్నారు. సంప్రదాయ వాదులు జరుపుకునే ప్రతీ పర్వదినానికి ఓ విశిష్టత, శాస్రేఈ్తయత ఇమిడి ఉన్నాయి. ఆశ్వయుజ మాసంలోని మొదటి తొమ్మిది రోజులూ శరన్నవరాత్రులుగా జరుపుకుంటారు. చివరి మూడు రోజులను దుర్గాష్టమి, మహర్నవమి, విజయదశమిగా జరుపుకోవడం ఆనవాయితీగా వసేట్తంది. దేవతా ముహుర్తంగా భావించే విజయదశమి రోజున ఏ పని ప్రారంభించినా విజయం తథధ్యం అనే నానుడి ఉంది. తిథి, వారం, నక్షత్రం, బలంతో ప్రమేయం లేకుండా శ్రవణ నక్షత్రంతో కూడిన అశ్వయుజ దశమి అన్ని రకాల విజయాలను చేరువ చేస్తుందని చతుర్వర్గ చింతామణి తెలియజేస్తోంది.

- శమీ పూజ ప్రత్యేకం...

దసరా రోజున జమ్మి చెట్టు శమీ వృక్షానికి పూజలు చేయడం సంప్రదాయంగా వస్తోంది. వనవాసం తర్వాత ఏడాది పాటు అజ్ఞాత వాసానికి వెళ్లే ముందు పాండవులు తమ ఆయుధాలను జమ్మిచెట్టుపై దాచి విరాట రాజు కొలువులో మారువేషాల్లో గడుపుతారు. అపరాజితాదేవిని శమీ వృక్షం రూపంలో ఆరాధించి ఏడాది తర్వాత ఆయుధాలు ధరించి యుద్ధంలో కౌరువులపై విజయం సాధిస్తారు. దేవతలు, రాక్షసులు కలిసి చేసిన క్షీరసాగర మథనంలో సైతం అమృతం ఆవిర్భవించింది కూడా దసరా రోజునే అని పురాణ వచనం. త్రేతాయుగంలో సైతం శ్రీరాముడు ఇదే రోజున రావణసంహారం చేసినట్లుగా ఇతిహాసాలు పేర్కొంటున్నాయి. చేసే పనుల్లో విజయం, వాంఛిత ఫలద్రం అవుతుందని నమ్మేవాళ్లు అందరూ నిత్య జీవితంలో తాము ఉపయోగించే పరికరాలను దసరా రోజున ఆయుధపూజ పేరుతో ఆచరిస్తారు.

- పాలపిట్ట దర్శనం..

దసరా పండుగ రోజు సాయంత్రం పాలపిట్టను చూస్తే శుభం కలుగుతుందనే నమ్మకం ఉంది. ఈ రోజున మూడు రకాల పక్షులను చూడటం ఆనవాయితీ. పాలపిట్టను చూస్తే పాపాలు, కర్రెపిట్టను చూస్తే కష్టాలు, గరత్మంతుడు అంటే గద్దను చూస్తే గండాలు తొలగుతాయని ప్రజల నమ్మకం.

- మహిషాసుర మర్ధనం

బ్రహ్మదేవుడి వరగర్వంతో దేవతలతో యుద్ధానికి తలపడిన మహిషాసురుడు ఇంద్రపదవిని చేపడతాడు., రాక్షస సంహారం కోసం దేవతల ప్రార్ధన మేరకు త్రిమూర్తుల తేజం కలిసి ఆవరించిందే ఆదిశక్తి అవతారం. శివుని తేజం ముఖంగా, విష్ణు తేజం బాహువులుగా, బ్రహ్మ తేజ పాదాలుగా పద్దెనిమిది చేతులతో సర్వ దేవతల ఆయుధాలతో అశేషమైన శక్తి సంపన్నురాలిగా ఆవిర్భవించిన ఆ శక్తి స్వరూపిణి. తొమ్మిది రోజుల పాటు యుద్ధం చేసి మహిషాసురున్ని అంతమొందించింది. పదో రోజున ప్రజలు సంతోషంగా జరుపుకున్న వేడుకనే విజయదశమిగా స్థిరపడిందంటారు. అందుకే ఈ నవరాత్రులు అమ్మను వివిధ రూపాల్లో ఆరాదిస్తారు.

## వర్షపు నీరు నిల్వకుండా రోడ్డు, డ్రైన్‌లు నిర్మాణ పనులు చేపట్టాలి

**మండలంలో పలు గ్రామాల్లో పర్యటించి అభివృద్ధి పనులకు శంకుస్థాపన**
**రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

*రఘునాథపాలెం, అక్టోబర్ 11, ప్రభాతవార్త:*

వర్షపు నీరు నిల్వకుండా సాఫీగా వెళ్లే విధంగా రోడ్డు, డ్రైన్‌ల నిర్మాణ పనులు ఉండాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత,జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మంత్రి రఘునాథపాలెం మండలంలో పలు గ్రామాల్లో పర్యటించి అభివృద్ది పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎంజిఎన్ఆర్ఈజిఎస్ నిధులు అంచనా విలువ రూ.27లక్షలతో పుటానితండాలో చేపట్టిన అంతర్గత 5, సిసిరోడ్డు నిర్మాణ పనులకు రూ.కోటి 36లక్షల50వేలతో బూడిదంపాడులో చేపట్టిన 27, సిసి రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు రూ.10లక్షలతో సూర్యతండాలో చేపట్టిన ఒక సిసి రోడ్డు పనులకు శంకస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ మండలంలో చేపట్టిన రోడ్డు, డ్రైన్, నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టాలని, పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మీయ సత్కారం

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 11 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సింగరేణి కాంట్రాక్టు కార్మికుల ఆధ్వర్యంలో శుక్రవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఏరియా జీఎం దుర్గం రామచందర్‌లను ఘనంగా సన్మానించారు. రాష్ట్రప్రభుత్వం, సింగరేణి సంస్థ యాజమాన్యం కాంట్రాక్టు కార్మికుల సేవలను గుర్తించి రూ.5వేలు ప్రోత్సాహక బోనస్ అందజేయడంపట్ల హర్షం వ్యక్తం చేస్తూ వారికి ఆత్మీయ సత్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.రాంగోపాల్, వి.కృష్ణంరాజు, ఎస్.గట్టయ్య, ఆంగోత్ మంగీలాల్, శివరామకృష్ణ, ముత్తమ్మ, సీత, కళావతి, కుమారి, కలమ్మ, రమణ, శ్రీనివాస్, ప్రసాద్, కస్నా, నాగేశ్వరరావు, తిరుపతి, రాజు, మహర్షి, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



## మతోన్మాద విధానాలు దేశానికి ప్రమాదకరం

**-సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండలంలోని కే.వీరభద్రాపురం గ్రామ సీపీయం శాఖ మహాసభ పూసం వెంకన్న అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ శాఖ మహాసభలో సీపీయం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు పాల్గొని తొలుత సీపీయం పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .. లౌకిక వాదానికి భిన్నంగా కొన్ని పార్టీలు మతోన్మాదాన్ని ప్రోత్స హించడం దేశానికి అత్యంత ప్రమాదకరమని, ఆయన అన్నారు. యుపీఏ 1 ప్రభుత్వానికి కమ్యూనిస్టులు మద్దతు పలికారని, ఆ సమయంలో దేశంలో పేద ప్రజలకు ఉపయోగపడే అనేక చట్టాలు తీసుకు వచ్చేందుకు కమ్యూనిస్టుల పాత్ర కీలకమని, ఉపాధి హామీ పథకం, అటవీ హక్కుల చట్టం, సమాచార హక్కు చట్టం, కార్మికుల చట్టాలు, ఆ సమయంలో వచ్చినవేనని ఆయన గుర్తు చేశారు. రైతులకు రూ.లక్షలు రుణమాఫీ చేస్తామని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రకటించిందని, కానీ ప్రస్తుతం కేసీఆర్ చేసిన విధంగానే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రైతులను మోసం చేస్తుందని ఆయన విమర్శించారు. దుమ్ముగూడెం మండలంలో సీపీయం పార్టీకు పూర్వ వైభవం తీసుకురావాలని, అందుకు కార్యకర్తలంతా సమిష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం నూతన శాఖ కార్యదర్శిగా పీ.అచ్చిరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు యలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య, కాటా బుచ్చిరాజు, వెంకన్నబాబు, రమేష్, శివరామకృష్ణ, రాజమ్మ, రంగమ్మ, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.





## వృత్తి విద్యా కోర్సుల ద్వారా ఉపాధి అవకాశాలు

**-పర్వతగిరి మోడల్ స్కూల్, కాలేజ్**

**-విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలి**

*పర్వతగిరి, అక్టోబర్ 11, ప్రభాతవార్త*



వృత్తివిద్యా కోర్సుల ద్వారా విద్యార్థులకు ఉపాధి అవకాశాలు దక్కే అవకాశం ఉంటుందని విద్యార్థులు విద్యలోనే కాకుండా అన్ని రంగాల్లో ముందుండాలనే ఆలోచనలతో మోడల్ స్కూల్ వృత్తివిద్య ఉపాధ్యాయులు ఆకులపెల్లి ప్రశాంత్, తెలిపారు. పర్వతగిరి మోడల్ స్కూల్ కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీదేవి ఇంచార్జ్ భవాని అనుమతితో ఈ కార్యక్రమం మొదలు పెట్టినట్లు ఆకులపల్లి ప్రశాంత్ తెలిపారు. 10 రోజుల పాటు విద్యార్థిని విద్యార్థులకు ఇంటర్‌షిప్ ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు ఇందులో భాగంగానే తిరుమల ఫ్లెక్సీ ప్రింటింగ్ షాప్‌లో ఫ్లెక్సీ ప్రింగింగ్ ఫోటోషాప్ అంశాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. ప్రభుత్వ మోడల్ స్కూల్‌కు చెందిన ఆరుగురు ఒకేషనల్ విద్యార్థులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒకేషనల్ ఉపాధ్యాయులు ఆకులపల్లి ప్రశాంత్, తిరుమల ఫెక్సీ ప్రింటింగ్ యజమాని దాడి ప్రశాంత్, విద్యార్థులు సంతోష్, సిద్దు, రాహుల్, బైరి వెంకన్న, రామకృష్ణ శ్రీనివాస్, సాంబరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి కార్మికులకు దసరా శుభాకాంక్షలు

*ప్రభాతవార్త- బాలసముద్రం:*



రీజియన్‌లోని తొమ్మిది డిపోల కార్మిక సిబ్బందికి, ఆఫీస్ స్టాఫ్‌కు, సెక్యూరిటీ సిబ్బందికి, మరియు తొమ్మిది డిపోల డిపో మేనేజర్లకు, సూపర్వైజర్లకు, వరంగల్ రీజినల్ మేనేజర్ డి.విజయభాను దసరా శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యంగా దసరా సందర్భంగా తమ విధులతో పాటు అదనంగా డబుల్ డ్యూటీలు చేసి ప్రాణికులను వారి గమ్యస్థానాలకు క్షేమంగా చేర్చిన రీజియన్‌లోని డ్రైవర్లకు కండక్టర్లకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. తిరిగి 13వ తేది నుండి 20వ తేది వరకు తిరుగు ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు క్షేమంగా చేర్చి ఆర్టీసికి మంచి పేరు తేవాలని ఆర్టీసి సిబ్బందిని కోరారు.

## దూర్గమాతను దర్శించుకున్న బీజేపీ రాష్ట్ర నాయకులు జన్నపరెడ్డి సురేందర్ రెడ్డి

**-అమ్మవారి ఆలయంలో శాలువాతో సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు**

*ప్రభాతవార్త ఎల్కతుర్తి:*

మండల కేంద్రంలో ఉన్న దుర్గ మాతను బీజేపీ పార్టీ రాష్ట్ర నాయకులు సురేందర్ రెడ్డి దర్శించుకొని ప్రజలు సుఖశాంతులతో జీవించాలని అమ్మవారిని వెడుకున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. బీజేపీ పార్టీ రాష్ట్ర నాయకులు చిన్నపరెడ్డి సురేందర్ రెడ్డిని శాలువాతో సన్మానించిన భక్తజన జన కమటీ మండల వ్యవస్థాపకులు శీలం ఆనీల్ కుమార్‌తో పాటు ఆలయ కమిటీ సభ్యులు చిట్టి గౌడ్, పైడిపల్లి కిరణ్, గొడిశాల శ్రీనివాస్, శ్రీధర్, విక్రమ్ గౌడ్, ప్రశాంత్, బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు కుడితాడి చిరంజీవి, పెరుగు మధు తదితర బీజేపీ కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.



## బతుకమ్మ పండుగకు బహుమతులు అందజేత

**-అంబాల రాజు**

*ప్రభాతవార్త ఎల్కతుర్తి:*



ఎల్కతుర్తి మండలంలోని ఇంద్రనగర్ గ్రామానికి చెందిన అంబాల రాజు ఆధ్వర్యంలో గ్రామంలో బతుకమ్మ పండుగ రోజున మహిళా మణులకు ప్రత్యేక బహుమతులను క్యాష్ రూపంలో అందించినట్లు రాజు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన గ్రామపంచాయతీ కార్యదర్శి గబ్బెట స్వామి అధ్యక్షతన ప్రజలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గబ్బెడ స్వామి మాట్లాడుతూ.. బతుకమ్మను పేర్చే విధానంలో మంచి కనబర్చినందుకు మొదటి బహుమతిగా అంబాల అనిత మొదటి బహుమతిగా రూ.1016, రెండవ బహుమతిగా కోరే లావణ్య రూ.716, మూడవ బహుమతిగా కోరే రమా రూ.516తో పాటు కన్సిలేషన్ ప్రైజులు కూడా ఇచ్చినట్లు వారు తెలిపారు. అంబాల రాజు మాట్లాడుతూ.. ఈ బహుమతులు గ్రామ కార్యదర్శి ఆధ్వర్యంలో జడ్జిలుగా నిర్వహించి సెలెక్ట్ కమిటీల ద్వారా ఏర్పాటు చేసి బహుమతులను అందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ అధ్యక్షులు సందెల నరేష్, ఉపాధ్యక్షులు గొర్రె శ్రీకాంత్, సాతూరి నరేష్, రంజిత్, మధు, కోరే రవీందర్, గొర్రె కృష్ణకర్, తిరుపతి, నరసయ్య, దసరా పోచయ్య తదితర గ్రామస్తులు పాల్గొనగా ప్రజలను చూసిన మహిళా మనలో సంతోషం వ్యక్తం చేస్తూ ఇలాంటి కార్యక్రమాలు గ్రామంలో ఏర్పాటు చేయాలని మహిళా మనులు తెలిపారు.

## పోల్నినేని రాజేశ్వరరావు స్మారక క్రీడోత్సవాలు

*ప్రభాతవార్త ఎల్కతుర్తి:*



మండలంలోని గోపాల్ పూర్ గ్రామంలో దసరా ఉత్సవాలలో భాగంగా గోపాల్పూర్ గ్రామ మాజీ సర్పంచ్ ఫోల్ నేని రాజేశ్వరరావు స్మారక దినోత్సవాలలో భాగంగా గ్రామస్తుల ఆధ్వర్యంలో గోపాల్పూర్ గ్రామంలో జడ్పీఎస్ఎస్ పాఠశాలలోని గోపాల్పూర్ గ్రామంలో వాలీబాల్, కబడ్డీ క్రీడోత్సవాలకు జరిగాయి. గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.3,500, రెండవ బహుమతి రూ.2,500, మూడవ బహుమతి రూ.1500తో పాటు కన్సిలేషన్ ప్రైజులు తన తమ్ముడు పోలినేని తిరుపతిరావు గెలుపొందిన వారికి ఇచ్చినట్లువారు తెలిపారు. గెలుపొందిన వారికి ఇచ్చినట్లువారు తెలిపారు. ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి వచ్చిన బత్తుల శ్రీనివాస్, కార్తీక్, గౌడ యువజన క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## పర్ణశాలలో అమ్మవారికి ప్రత్యేక పూజలు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతరామచంద్రస్వామి వారి దేవస్థానానికి అనుబంధ దేవాలయమైన దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల దేవాలయంలో దసరా శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా శ్రీమహాలక్ష్మి అమ్మవారి అలంకరణలో అమ్మవారికి శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు. దసరా శరన్నవరాత్రి 8వ రోజు అమ్మవారికి విశేష పూజలు, కుంకుమార్చన నిర్వహించారు. పర్ణశాలకు వచ్చిన యాత్రికులతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన అనేకమంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇంచార్జ్ అనిల్‌కుమార్, ఆలయ అర్చకులు భార్గవాచార్యులు, నర్సింహాచార్యులు, శ్రీరంగం వెంకటాచార్యులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## నష్టపోయిన పంటలను పరిశీలించిన సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి

*ప్రభాతవార్త ఎల్కతుర్తి:*



మండలంలోని పలు గ్రామాలలో అకాల వర్షాలకు నష్టపోయిన పంటలను పరిశీలించిన సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి ఆధ్వర్యంలో పరిశీలించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి మాట్లాడుతూ.. గోపాల్పూర్ గ్రామంలో ఎల్తూరి రాజేష్ రైతు దాదాపుగా మూడు ఎకరాలు నేలకొరిగి దెబ్బతిన్నదని అన్నారు. వెంటనే నష్టపోయిన రైతులకు ప్రభుత్వము ఎకరాకు లక్ష రూపాయలు అందించాలని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరి రాములు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రే లక్ష్మణ్, మండల కార్యవర్గ సభ్యులు నిమ్మల మనోహర్, సిపిఐ గ్రామ కార్యదర్శి సూర మొగిలి, రైతులు కర్రె మురళి, కర్ర రమేష్, మేకల రాజు తదితరులు పాల్గొన్నారు.

## కమనీయం ... రమణీయం ... రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు అమరవాది మధు, పొడిచేటి రామభద్రాచార్యులు ముందుగా శ్రీస్వామి వారి సహస్త్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## వీరలక్ష్మి అలంకారంలో కరుణించిన శ్రీలక్ష్మీతాయారమ్మ వారు

**-నేడు మహాలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్న అమ్మవారు**

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భద్రా చలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానంలో శ్రీదేవీశరన్నవరాత్రోత్సవ ప్రయుక్త విజయదశమి వేడుకలు నేత్రపర్వంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ అష్టలక్ష్మి అలంకా రాలలో దర్శనమిస్తుండగా ... శుక్రవారం వీరలక్ష్మి అలంకారంలో దర్శనమిచ్చి భక్తులను దీవించారు. అర్చకస్వాములు ముందుగా ఉదయం అమ్మవారి సన్నిధిలో అభిషేకం, అమ్మవారిని వీరలక్ష్మి అలంకారం గావించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. మధ్యాహ్నం కుంకుమార్చన, విశేషదర్బారు సేవ, నివేదన, మంత్రపుష్పం, భక్తులకు ప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలను నిర్వహించారు.

# కులమతాలకు అతీతంగా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు శ్రీకారం







### - ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు శంకుస్థాపన చేసిన పొన్నం

**తిమ్మాపూర్,ప్రభాత వార్త:** కులమతాలకు అతీతంగా విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు శ్రీకారం చుట్టిందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం తిమ్మాపూర్ మండలం యాదవుల పల్లి గ్రామంలో 20 ఎకరాల స్థలంలో నిర్మించే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణానికి భూమి పూజచేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యాశాఖను పట్టించు కోలేదని, కుల,మత ప్రతిపాదికన గురుకులాలు ఎర్పాటు చేసిందని విమర్శించారు. రైతులకు రూ.రెండు లక్షల లోపు రుణమాఫీ చేస్తున్నామని అన్నారు. గ్రామాల్లో ఇంకా ఎవ్వరికైనా రుణ మాఫీ కాకుంటే అధికారులను సంప్రదించాలని కోరారు.రూ.2 లక్షలపైన రుణాలు ఉన్న రైతులకు కూడా రుణమాఫీ చేసే ఆలోచనుందని,పైన ఉన్న రుణాన్ని వారు చెల్లిస్తే మిగతా రుణమాఫీని ప్రభుత్వం చేస్తుందని ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్య,వైద్యం,వ్యవసాయాబివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. నిరుద్యోగులకు పోటీ పరీక్షలు నిర్వహించి ఉద్యోగాలు ఇస్తూంటే తాము ఇచ్చిన నోటిఫికేషన్లతోనే ఉద్యోగాలు ఇస్తూన్నారని బిఆర్ఎస్ అనడం సిగ్గు చేటని అన్నారు.గత ప్రభుత్వంలో నోటీఫికేషన్ ఇవ్వడం,ఎవ్వరితోనో ఒకరితో కోర్టులో కేసులు వేయించి నిలిచిపోయేలా చేయడం చూశామన్నారు. డీఎస్సీ ద్వారా 10 వేల ఆరువందల మందికి ఉద్యోగ నియమాక పత్రాలు అందించామన్నారు.ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ వచ్చే జూన్ లోపు ఇంటిగ్రేటెటెడ్ స్కూల్‌ను ప్రారంబించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ పమేలా సత్పతి,అడిషనల్ కలెక్టర్లు ప్రఫూల్ దేశాయి,లక్ష్మీకిరణ్,ఆర్డీఓ మహేశ్వర్, తహాసీల్దార్ విజయ్‌కుమార్,కాంగ్రెస్ మండల అద్యక్షులు మోరపల్లి రమణారెడ్డి, నాయకులు సుధగోని లక్ష్మీ నారాయణ గౌడ్,తుమ్మనపల్లి శ్రీనివాస రావు, ఎల్కపల్లి సంపత్, ఆషీక్‌పాష, సమద్, బండారు రమేష్, మాచర్ల అంజయ్య గౌడ్,బుధారపు శ్రీనివాస్, గంకిడిలక్ష్మారెడ్డి,చింతల లక్ష్మారెడ్డి తదితరులు పాల్గోనారు.

# రాంలీల ఉత్సవానికి బారీ ఏర్పాట్లు

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో రాంలీల ఉత్సవానికి బారీ ఏర్పాట్లను చేసినట్లు ఉత్సవ సమితి సభ్యులు తెలిపారు. విజయదశమి సందర్భంగా హిందూ ఉత్సవసమితి అద్వర్యంలో ఈ ఉత్సవాలు నిర్వహించారు. రాంలీల ఉత్సవ సమితి కన్వీనర్ కటుకం మహేష్ తెలిపారు. ముఖ్యవక్తగా రాదమనోహర్ దాస్, రామబాణం సందించడానికి ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అదినేత వి. నరేందర్ రెడ్డి హజరు అవుతున్నట్లు తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అద్యక్షులు పడకంటి క్రిష్ణ, వ్యవస్థ ప్రముఖ్ చేపూరి సత్యనారాయణ, హిందూ ఉత్సవ సమితి ఎన్నం మునిందర్, కో కన్వీనర్‌లు మొలుమురి రమేష్, నాయకులు దండె లింగన్న, సిరిపురం శ్రీనివాస్, దూస రాము, దండె సత్యానంద్, దండె మహేష్, గుండేటి శివశంకర్, చల్లా అనూష్, తాడూరి రామకృష్ణ, జిట్ట కుమార్, ఇప్పనపల్లి రాజేశం, మొలుమురి రాజేశం, రొడ్డవేణి రాజు, పిట్టల రఘు, బ్రాహ్మణపల్లి నాగరాజు, బొమ్మిడి రాజేందర్, గాజుల రాజు, పాకల మహేష్, తదితరులు పాల్గోన్నారు.

# దేవంపల్లిలో పనిచేయని బోరుపంపు

### పట్టించుకోని అధికారులు



**మానకొండూర్, ప్రభాతవార్త :** మండల పరిధిలోని దేవంపల్లి గ్రామంలో బోరుపంపు పనచేయడం లేదని గ్రామ అధికారులకు తెలిపిన పట్టించు కోవడం లేదని గ్రామస్థులు శుక్రవారం తెలిపారు. గ్రామంలో నుండి కందుల పల్లె వెళ్లే రహదారిలో ఉన్న బోర్‌పంపు గత కొన్ని నెలలుగా పనిచేయడం లేదని, దీంతో బోర్‌పంపు చుట్టూ చెత్తాచెదారం, పశువుల పేడతో పేరుకుపోయింది. కాలనీలో తాగునీటి సమస్యతో ప్రజలకు ఇబ్బందులు పడుతున్న గ్రామ పాలన అధికారులు ప్రజల సమస్యల పట్టించు కోవడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బోర్‌పంపును మరమ్మత్తులు చేపట్టి ప్రజలకు గానీరును అందించాలని ప్రజలు కోరుతున్నారు.

# దసరా పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలి

### మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



**మానకొండూర్, ప్రభాతవార్త :** మానకొండూర్ నియోజకవర్గ ప్రజలు దసరాపండుగ వేడుకలను ఆనందోత్సవాల మధ్య జరుపు కోవాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నిర్వహించే మొదటి పండుగ దసరా అన్నారు. మానకొండూర్ నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, మహిళలకు, ప్రజలకు ఎమ్మెల్యే కవ్వంపల్లి దసరా శుభాకాంక్షలు తెలిపారు.

# మున్సిపాలిటీ నూతన చైర్మెన్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన చెవుగోని రజిత శ్రీనివాస్

*నకిరేకల్ 11 ప్రభాతవార్త*



మున్సిపాలిటీ చైర్మెన్‌గా ఎన్నికైన చెవుగోని రజితకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఏకగ్రీవంగా ఎన్నిక చేసినందుకు కౌన్సిలర్లకు ధన్యవాదాలు తెలియజేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం. నకిరేకల్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం నా వంతు సహకారం ఉంటుందని ప్రజలకు సేవ చేస్తూ ప్రభుత్వంకి మంచి పేరు తీసుకరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ బాలయ్య, మున్సిపల్ వైస్ చైర్మెన్ మురారిశెట్టి ఉమారాణి కృష్ణమూర్తి, గాజుల సుకన్య శ్రీనివాస్, భిక్షంరెడ్డి, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మికుల ప్రాణాలకు అభయం కాటమయ్య రక్షణ కవచం

*నకిరేకల్ 11 ప్రభాతవార్త*

కల్లుగీత కార్మిక ప్రాణాలకు అభయం, కాటమయ్య రక్షణ కవచం అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శుక్రవారం నాడు నకిరేకల్ పట్టణంలోని హైస్కూల్ నందు తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డితో కలిసి గౌడ కులస్తులకు రక్షణ కవచం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్ గీత కార్మికులను ప్రమాదం నుంచి రక్షించాలని ఈ కార్యక్రమం చేపట్టారు. అదేవిధంగా మన నియోజకవర్గంలో మొదటి విడత 208 మందికి కిట్లను పంపిణీ చేశారు. ప్రతి ఒక గీత కార్మికుడికి ఈ కిట్లను పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ చెవుగోని రజిత శ్రీనివాస్, ఎక్సైజ్ సూపిరిండెంట్, ఎక్సైజ్ సిఐ మల్లయ్య, గౌడ కులస్తులు, నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# పదిరూపాయల నాణేములు చెల్లుబాటులో ఉన్నాయి

### - యూబిఐ బ్యాంకు మేనేజర్ గొల్లపల్లి రాము



**చొప్పదండి ప్రభాతవార్త:** పదిరూపాయల నాణేములు చెల్లుబాటులోనే ఉన్నాయని చొప్పదండి యూనియన్ బ్యాంకు మేనేజర్ గొల్లపల్లి రాము తెలిపారు. కొందరూ తెలియక పదిరూపాయల నాణేములు చెల్లుబాటులో లేవని వాటిని స్వీకరించడం లేదని అన్నారు. ఆర్‌బిఐ పదిరూపాయల నాణేములను రద్దు పర్చలేదని చలమణిలో నే ఉన్నాయని తెలిపారు. ఈ మేరకు ఆయన బ్యాంకుఅసిస్టెంట్ మేనేజర్ జక్కుల మహేష్ ఇతర సిబ్బందితో కలిసి పలు దుకాణాలను ప్రధాన రహదారులలో కలుస్తూ ఫ్లా కార్డులతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభాత వార్తతో మాట్లాడారు. తమ యూనియన్ బ్యాంకులో పదిరూపాయల నాణేములను స్వీకరిస్తామని తెలిపారు. చెల్లుబాటులోనే ఉన్నాయని తెలిపారు. ప్రజలు అనవసరమైన అపోహాలు నమ్మవద్దని ప్రజలకు, పలు దుకాణా దారులకు సూచించారు. తమ బ్యాంకు సేవలను వినియోగ దారులు వినియోగించుకోవాలని మెరుగైన సేవలు ఖాతాదారులకు అందించేందుకు తమ యూనియన్ బ్యాంకు సిద్ధంగా ఉందని తెలిపారు.

# అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త*



దేవి శరన్నరాత్రి ఉత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని జమ్మిచెట్టు వద్ద కొలువుదీరిన అమ్మవారి మండపంలో గ్రామానికి చెందిన చిరుమర్తి గోపాల్ గౌరమ్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ జమ్మిచెట్టు వద్దే కొలువున్న అమ్మవారి వద్ద పూజలు చేయడం సంతోషంగా ఉందని అన్నారు.కార్యక్రమంలో ఉత్సవాల నిర్వహణ కమిటి సభ్యులు, భవానీ మాలాధరులు, భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై లారీ దగ్ధం





### రహదారిపై గంటల తరబడి నిలిచిపోయిన వాహనాలు

**నల్గొండ ప్రభాతవార్త ప్రతినిధి (చిట్యాల)**

నల్గొండ జిల్లా చిట్యాల పట్టణ శివారులోని జాతీయ రహదారిపై లోడుతో వెళ్తున్న సిమెంట్ లారీ ప్రమాదవశాత్తు జాతీయ రహదారిపై గల కల్వర్టును ఢీకొట్టి పల్టీ కొట్టడంతో డీజిల్ ట్యాంకుకు మంటలు అంటుకుని పూర్తిగా దగ్ధమైన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నార్కట్‌పల్లి వైపు నుండి చిట్యాల మీదుగా హైదరాబాద్ వైపుకు సిమెంట్ లోడుతో వెళ్తున్న లారీ శుక్రవారం ఉదయం చిట్యాల పట్టణ శివారులో జాతీయ రహదారిపై రైల్వే స్టేషన్‌కు వెళ్లే సర్కిల్ రోడ్డులోని కల్వర్టును ఢీకొట్టింది. దీంతో లారీ డీజిల్ ట్యాంకర్ కల్వర్టును ఢీకొట్టడంతో పగిలిపోయి ఒకసారిగా మంటలు అంటుకున్నాయి. దీంతో లారీ పూర్తిగా దగ్ధమైంది. కాగా సిమెంట్ లోడుతో వెళ్తున్న లారీ దగ్ధమైన ప్రమాద సంఘటనకు సమీపంలోనే గురువారం రాత్రి ఇసుక లోడుతో వెళ్తున్న మరో లారీ ప్రమాదవశాత్తు అదుపు తప్పి పల్టీ కొట్టింది. దీంతో ఈ పల్టీ కొట్టిన ఇసుక లోడు లారీ జాతీయ రహదారి ప్రక్కనే పడి ఉండడంతో ఈ లారీని తప్పించబోయి సిమెంటు లోడుతో వెళ్తున్న లారీ అదుపుతప్పి కల్వర్టును ఢీకొట్టి ప్రమాదానికి గురై దగ్ధమైనట్లు తెలుస్తోంది. కాగా ఈ వేర్వేరు ఘటనలో లారీల చోదకులు వెంటనే లారీల నుండి దిగిపోవడంతో ప్రాణపాయస్థితి నుండి బయటపడ్డారు.

### జాతీయ రహదారిపై నిలిచిన వాహనాలు



జాతీయ రహదారిపై లారీ పల్టీ కొట్టి దగ్ధమైన ఓ లారీ జాతీయ నిలిచిపోవడంతో రహదారిపై వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. అంతేకాకుండా దసరా పండుగ సందర్భంగా హైదరాబాద్ నుండి విజయవాడ వైపుకు వెళ్లే వాహనాల సంఖ్య పెరిగిపోవడంతో కొద్దిసేపు వాహనాలు కిలోమీటర్ల మేర ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. దీంతో వాహనాలను ఒకవైపు నుండి మళ్లించడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ క్రమంలో వాహనాలు పూర్తిగా ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ఇదే సమయంలో హైదరాబాద్ నుండి నల్గొండలో జరిగే ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తున్న రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కాన్వాయ్ కూడా ట్రాఫిక్‌లో నిలిచిపోయింది. దీంతో పోలీసులు వెంటనే వాహనాలను ఒకవైపుకే పంపించడంతో కొన్ని వాహనాలు ముందుకు సాగాయి. మధ్యాహ్నం వరకు ట్రాఫిక్ ఇబ్బందులను వాహనదారులు ఎదుర్కొన్నారు. జాతీయ రహదారిపై పడిపోయిన లారీలను పోలీసులు జెసిబిల సహాయంతో పక్కకు తొలగించారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నల్గొండ నుండి హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణంలో వెళ్తున్న సమయంలో ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఉండేందుకు గాను రహదారిపై ట్రాఫిక్‌ను సుమారుగా ఇరవై నిమిషాల పాటు నిలిపివేశారు. దీంతో రహదారిపై మరింత ట్రాఫిక్ నిలిచిపోయింది. అంతేకాకుండా రహదారిపై ట్రాఫిక్ పెరిగిపోవడంతో పలు వాహనాలు కదిలే సమయంలో ఒకదానితో మరొకటి పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. కాగా నార్కట్‌పల్లి సిఐ నాగరాజు, చిట్యాల ఎస్ఐ నకిరేకంటి ధర్మాతో పాటు నల్గొండ సిఐ రాజు, పలువురు ఎస్ఐలు పోలీసులు చిట్యాలకు చేరుకొని రహదారిపై నిలిచిన ట్రాఫిక్‌ను క్రమబద్ధికరించారు. అనంతరం నల్గొండ డిఎస్పీ శివరాంరెడ్డి చిట్యాలకు వచ్చి పరిస్థితిని సమీక్షించారు. కాగా జరిగిన సంఘటనపై ఏలాంటి ఫిర్యాదులు రాలేదని కేసులు నమోదు చేయలేదని చిట్యాల ఎస్ఐ నకిరేకంటి ధర్మా తెలిపారు.

## మృతుని కుటుంబానికి నిత్యావసర సరుకుల అందజేత

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త*




ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందిన అక్కెనపల్లి గ్రామానికి చెందిన అక్కెనపల్లి సైదులు కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు 25 కిలోల బియ్యం మరియు నిత్యావసర సరుకులను అందించారు. కార్యక్రమంలో మిడిదొడ్డి సోమ నర్సయ్య, మిడిదొడ్డి శంకరయ్య, మిడిదొడ్డి నర్సింహ్మా, శివ శంకర్, అక్కెనపల్లి అంజి, మిడిదొడ్డి కిరణ్ తేజు, బాలాజి, శిరబోయిన రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొనసాగుతున్న నవరాత్రి ఉత్సవాలు

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త*



శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలను మండలమంతటా ఘనంగా నిర్వహిస్తున్నారు. పట్టణకేంద్రంలోని 13 వార్డులో ఏర్పాటు చేయబడిన అమ్మవారి మండపంలో శుక్రవారం అమ్మవారి సన్నిధిలో ఘనంగా పూజలే నిర్వహించారు. పూజా కార్యక్రమాలలో భాగంగా భవానీ మాలాధరులు అమ్మవారికి బోనాలు సమర్పించారు. అమ్మవారి సన్నిధిలో మంగళహారతులు, కీర్తనలు, గీతాలను మహిళలు ఆలపించి తమ భక్తిని చాటుకున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం ఉత్సవాల నిర్వహణకు సహకరిస్తున్న భక్తులను కమిటి సభ్యులు సన్మానించి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో కమిటి సభ్యులు, భక్తులు, స్థానికులు, భవానిఈ మాలాధరులు పాల్గొన్నారు.

## మహాచండి యాగం

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త*



పట్టణంలోని సమ్మక్క సారక్క దగ్గర ఏర్పాటు చేసిన అమ్మవారి సన్నిధిలో దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం మహాచండి యాగాన్ని శాస్రోక్తంగా నిర్వహించారు. వమిషాపుర మర్ధినీ అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారి సన్నిధలో అర్చకులు ఉత్తరపల్లి నరసింహాచార్యుల ఆధ్వర్యంలో గణపతి పూజ, పుణ్యాహవాచనం, అమ్మవారి అభిషేకములు, చండి హోమములను ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు అశోక్ స్వామి, గూర్జ రామచంద్రం అండాలు, బుజ్జి , క్రాంతి, బండారు గణేష్, అరవిందు, దినేష్ చారి, గుజ్జ రాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అమ్మవారికి బోనం సమర్పించిన అశోక్ స్వామి

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త*

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పట్టణంలోని 13వ వార్డులో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో పట్టణ కేంద్రానికి చెందిన భవాని మాలాధరులు , శివసత్తులు అశోక్ స్వామి మేళతాళాలతో వివిధ విన్యాసాలతో నాట్యం చేస్తూ అమ్మవారికి పెద్ద బోనం సమర్పించారు. అమ్మవారి అనుగ్రహంతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆయన కోరుకున్నారు. అమ్మవారికి బోనం సమర్పించినందుకు కమిటి సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కమిటి సభ్యులు దోసపాటి ప్రసాద్, చల్లా వాసుదేవ్, దోసపాటి రఘు, అమరవాది రాములు, మట్టిపల్లి శ్రీను, మట్టిపల్లి రాజు, ప్రజ్ఞాపురం రాములు, రాచకొండ నర్సింహ్మాచారి, దాచపల్లి రవి, రాధారపు బిక్షపతి విజయలక్ష్మి, వెంకట్ రెడ్డి, భక్తులు, భవానీ మాలాధరులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయితీ సిబ్బందికి గాజుల పంపిణీ

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త*



సౌభాగ్యానికి చిహ్నంగా భావించే గాజులను పండుగ పూజట అందించి అమ్మవారి చల్లని కృప అందరికీ అందాలని కోరుకున్నారు పట్టణానికి చెందిన బండారు రాంబాబు రాజ్యలక్ష్మి దంపతులు. దసరా కానుకగా నార్కట్‌పల్లి గ్రామ పంచాయితీ మహిళా కార్మికులకు శుక్రవారం గాజులను అందించి అందరికీ పండుగ శుభాకాంక్షలను తెలిపారు. పండుగపూట తమకు గాజులను అందించినందుకు కార్మికులు వారి కుటుంబ సభ్యులకు కృత్ఞతలు తెలిపి సంతోషించారు.

# నేడు గార్లలో జాతీయజెండా ఆవిష్కరణ

**- దేశంలో ఎక్కడాలేని విధంగా దసరా రోజు జాతీయ జెండాను ఆవిష్కరించడం ఆనవాయితీ**

**-జాతీయభావాన్ని, జాతిమత సమైక్యాన్ని, దేశభక్తిని మననం చేసుకుంటు ప్రత్యేక అధికారి ఎంపిడిఓ ఎం.మంగమ్మ చేతుల మీదుగా త్రివర్ణపతాకావిష్కరణ**

**-2018సంవత్సరంలో ఎంపిడిఓ ఏలూరి అనురాధ ఆవిష్కరణ చేయగా 2024లో ఎంపిడిఓ ఎం.మంగమ్మ ఆవిష్కరణ చేయనున్నారు.**

*గార్ల, అక్టోబర్11 ప్రభాతవార్త:*

జాతీయ భావాన్ని, జాతిమత సమైక్యాన్ని దేశభక్తిని మననం చేసుకుంటు అందుకు చిహ్నాంగా నేటి విజయదశమి పర్వదినాన మహబూబాబాద్ జిల్లా గార్లమండల కేంద్రంలో ప్రత్యేక అధికారి మండల అభివృద్ధి అధికారి ఎం.మంగమ్మ జాతీయపతాకాన్ని ఆవిష్కరించనున్నారు. ప్రతి యేటా గ్రామ పంచాయితీ సర్పంచ్ జాతీయ జెండాను ఆవిష్కరించడం జరుగుతుంది. 2018 సంవత్సరంలో సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో ప్రభుత్వం గ్రామ పంచాయితీల పాలన ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో జరపాలని నిర్ణయంతో దసరారోజు ప్రత్యేక అధికారిగా ఎంపిడిఓగా పనిచేసిన ఏలూరి అనురాధ చేతుల మీదుగా ఆవిష్కరణ జరగడం, అదేవిధంగా ఈయేడాది కూడ సర్పంచుల పదవీ కాలం ముగియండంతో మేజర్ పంచాయితీ ప్రత్యేక అధికారి ఎంపిడిఓ ఎం.మంగమ్మ చేతుల మీదుగా జాతీయ జెండా ఆవిష్కరణ జరుగడం ఎంపిడిఓలు ఇద్దరు మహిళలు కావడం విశేషమే కాకుండా కొత్తదనం సంతరించుకోనుంది.



ప్రతియేటా ఆనవాయితీగా దసరా పర్వ ధినాన త్రివర్ణ పతాకం ఆవిష్కరణ ఆనవాయితీగా వస్తున్న తంతు అందుకుగాను స్థానిక మసీద్ సెంటర్‌లో పాలీష్ బండలతో పరిచిన జెండాగద్దె, జెండాకర్రను గ్రామపంచాయితీ సిబ్బంది సిల్వర్ రంగులు, రంగురంగుల పూలతో అలంకరించి సిద్ధం చేశారు. మన భారతదేశంలో ఎక్కడా లేని విధంగా నిజాం నవాబు కాలం నుంచి వస్తున్న ఈ ఆనవాయితీని నేటికి అమలుచేస్తు నాడు నవాబు కాలంలో నవాబు ఏవిధంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించాడో అదే రీతిలో ఇప్పటికి గార్లలో నిర్వహిస్తున్నారు.

దసరారోజు మూడురంగుల జె ండాను ఆవిష్కరించడానికి గల కారణాలు చరిత్ర వివరాల్లోకి వెళ్ళితే..... నిజాం కాలంలో శాంతిభద్రతల నిర్వహణకు ఇప్పుడున్న స్థానిక మసీద్ ప్రక్కన పోలీస్‌ఠాణాను ఏర్పాటు చేశారు. అప్పటికే ఠాణా వెనుక మైసమ్మ ప్రతిష్ఠజరిగి ఉండేను. ప్రతియేటా విజయదశమి రోజు పోలీస్ ఠాణాలో ఆయుధపూజలు ముగిసిన అనంతరం ఠాణావెనుక భాగాన ప్రతిష్ఠ జరిగిన మైసమ్మ వద్ద మేకపోతును బలిచ్చి ముస్లీం సాంప్రదాయ ప్రకారం మసీదు ఎదురుగా ఏర్పాటుచేసిన గద్దెపై పచ్చజె ండాను నవాబు ఎగురవేసేవారు. అనంతరం సమీప తూర్పున గల తూర్పు ఆంజనేయ స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన జమ్మిపూజకు వెళ్ళేవారు. అలా నవాబు కాలంలో జరిగే తంతు.... దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం ప్రజాపాలన ఏర్పడటం ఎన్నికలకు ప్రజలు సమాయత్తం కావడం నిజాం నవాబు కాలం నుంచి ఉన్న గార్ల పట్టణం మున్సిపాలిటీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాగా 1952 సంవత్సరంలో జరిగిన ఎన్నికలలో ఉమ్మడి కమ్యునిస్టు పార్టి పేరు మినహా మాటేటి కిషన్‌రావు ఎన్నికకావడం జరిగింది. నాడు కాంగ్రేస్ పార్టి అభ్యర్థులు నామినేషన్లను ఎన్నికల అధికారులు తిరస్కరించారు. గార్లమసీదు సెంటర్‌లో జెండాగద్దె వద్ద పతాకాన్ని ఎగురవేసే విషయంలో కాంగ్రేస్, కమ్యూనిస్టుపార్టీల మధ్య ఘర్షణలు జరిగాయి. ఇలా అయితె ఎలా అని నాటి మున్సిపాలిటీ సభ్యులు సమావేశం జరిగి పార్టిజెండాను ఎగురవేసిన ఇబ్బందులు తలెత్తుతాయని ఒక నిర్ణయానికి వచ్చి ఆనవాయితీగా జెండా ఆవిష్కరణను వదిలివేయడం సరియైనది కాదు కావున అందరికి ఆమోద యోగ్యంగా మూడు రంగుల జాతీయ జెండాను దేశ భక్తికి చిహ్నాంగా చైర్మన్ ఎగురవేయాలని నిర్ణయం చేసుకొని తీర్మాణం చేశారు. దీంతో 1958వ సంవత్సరంలో మొదటిసారిగా చైర్మన్ కిషన్‌రావు దసరా పండుగన త్రివర్ణపతాకాన్ని ఆవిష్కరించి గౌరవవందనం స్వీకరించారు. అప్పటి నుండి అదే రీతిలో జరుగుతు... మారుతున్న కాలానుగుణంగా వస్తున్న మార్పులతో గార్ల మున్సిపాలిటీ కాస్తా మేజర్‌గ్రామ పంచాయితీగా రూపుమారడం జరిగింది. అనాటి నవాబుల కాలనుంచి వస్తున్న జెండా ఆవిష్కరణ అనుసరిస్తున్న విధానాలు నేడు పంచాయితీ పాలనలో పంచాయితీ పాలకులు అవలంభిస్తు మేజర్ పంచాయితీ ప్రధమపౌరుడు సర్పంచ్ కావున అదే ఆనవాయితీని ఎవరైతే సర్పంచ్‌గా ఎన్నిక కాబడుతారో అతనే జెండా ఆవిష్కరణ చేయడం జరుగుతుంది. కాని ఈయేడాది సర్పంచుల పదవీ కాలం ముగీయడంతో పంచాయితీల పాలన ప్రత్యేక అధికారుల పర్యవేక్షణంలో జరుగుతున్నందున మేజర్ గ్రామపంచాయితీ ప్రత్యేక అధికారి ఎంపిడిఓ కావున 12న శనివారం జరుపుకోబోయె విజయదశమి రోజు ఎంపిడిఓ ఎం.మంగమ్మ చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ జరుగును. ఈవిధానం స్థానిక గ్రామపంచాయితీ కార్యాలయం నుండి ఎంపిడిఓ జాతీయ పతాకాన్ని ప్రత్యేక పోలీస్ బందోబస్తు, మేళతాళాలు, డప్పుచప్పుల్లు మధ్య అన్ని పురవీధుల గుండా ప్రదర్శనలు చేస్తు టపాసు బాంబుల మోతలతో మసీదు సెంటర్ చేరుకుని అచట సిద్ధం చేసిన గద్దెమీద త్రివర్ణపతాకాన్ని ఎగుర వేయనున్నారు. అచ్చటి నుండి తూర్పు అంజనేయస్వామి ఆలయంలో వేదపండితుల వేదమంత్రాల నడుమ జమ్మిపూజ నిర్వహించి, అచటి నుండి గ్రామశివారులలో పాలపిట్టను దర్శనం చేసుకోవడం ఆనవాయితీగా వస్తుంది. దేశంలో ఎక్కడాలేని ఈసందర్భాన్ని ప్రజలు విజయదశమి పర్వదినాన జరుపుకోవడాన్ని గార్లమండల ప్రజలు గర్వంగా చెప్పుకుంటున్నారు.

## కాటమయ్య రక్షణ కవచాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడింది**

**-నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

*నర్సంపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త*

కాటమయ్య రక్షణ కవచాన్ని గౌడ సోదరులు సద్వినియోగం చేసుకోవాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు శుక్రవారం నర్సంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలో 199 ఉంది. గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం కిట్లను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చేతులమ ఈదుగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ కాటమయ్య కవచం కిట్లను గీత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని అనాధి నుండి గీత కార్మికులు గ్రామాలలో ఆర్థిక అభివృద్ధికి ఆగ్రభాగాన నిలిచారని గీత కార్మికుల కులవృత్తి ద్వారా గ్రామాల్లో ఉన్నటువంటి డబ్బు



పట్టణాలకు వెళ్లేది కాదని ఇంగ్లీషు మందులతో యువకులు ప్రాణాలకు ప్రమాదం జరుగుతుంని ఎంతో నాణ్యమైన కళ్ళు ప్రజలకు అందించి వారి ఆరోగ్యానికి గీత కార్మికులు దోహదపడేవారని కులవృత్తుల ద్వారా గ్రామాల అభివృద్ధి చెందుతాయని అన్నారు. గీత కార్మికులకు మేనిఫెస్టోలో ఉన్న విధ:గా అన్ని పథకాలను పూర్తి స్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని గీత కార్మికులకు కంఠమహేశ్వర స్వామి దేవాలయాలకు అవసరమైన సహకారాన్ని అందిస్తానని ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుండి పడి తాత్కాలికంగా దెబ్బలు తలిగిన వారికి గతంలో పదిహేను వేల రూపాయలు ఇచ్చేవారని రాభోయే రోజుల్లో 25000 ఇచ్చే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లానని హామి ఇచ్చారు. నియోజకవర్గంలోని ఏడు మండలాలకు గాను నర్సంపేట మండలంలోని 34మంది గీత కార్మికులకు దుగ్గొండి మండలంలో 31 మంది కార్మికులకు ఖానాపురం మండలంలో 37 మంది కార్మికులకు నల్లబెల్లి మండలంలో 33మంది కార్మికులకు నెక్కొండ మండలంలో 40మంది కార్మికులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా కాటమయ్య రక్షణ కవచం కిట్టను అందించారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి పుష్పలత, ఎక్సైజ్ శాఖ డీఎస్పీ మురళీధర్, సీఐ నరేష్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, కౌన్సిలర్లు, బత్తిని రాజేందర్, ఎలకంటి విజయ్‌కుమార్, మోకుదెబ్బ రాష్ట్ర నాయకులు అనంతుల రమేష్, గోపా డివిజన్ అధ్యక్షులు రాముని సుధాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు గీత కార్మిక సంఘ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఫొటోగ్రఫి, షార్ట్‌ఫిల్మ్ పోటీలకు ఆహ్వానం

**-జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్**

*మహబూబాబాద్,అక్టోబర్11,ప్రభాతవార్త:*



పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పరిధిలోని ఔత్సాహిక ఫొటోగ్రావర్లకు ఫొటోగ్రఫి, షార్ట్‌ఫిల్మ్‌కు సంబందించి తెలంగాణ రాష్ట్ర పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ పోలీస్ ఫ్లాగ్ డే పోలీస్ అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరిస్తూ ఈ నెల 21న వారోత్సవాలు నిర్వహించబడుతాయని ఈ పోటీలకు విద్యార్థులతో పాటు యువత ఔత్సాహిక ఫొటోగ్రాఫర్లు ఉత్సాహంగా పాల్గొనాలని అన్నారు. ఇందులో భాగంగా పోలీస్‌ల త్యాగాలు, పోలీస్ విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఇటీవల కాలంలో తీసిన 3ఫొటోలు, తక్కువ నిడివి(3నిమిషాలు) గల షార్ట్‌ఫిలిమ్స్ తీసి రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈ నెల 20వ తేదీ లోపు జిల్లా పోలీస్ కార్యాలయంలో షార్ట్‌ఫిల్మ్ లోడ్ చేసిన పెన్‌డ్రైవ్, 10-8 సైజ్ ఫొటోలను పోలీస్ పిఆర్‌వోకు అందజేయాలన్నారు. పూర్తి వివరాల కోసం 7702513469నెంబర్‌ను సంప్రదించాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం శ్రమించి తమ అసువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నిర్వహిస్తున్న పోటీలకు విద్యార్థులతో పాటు ఔత్సాహికులు పెద్దసంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## చెడుపై విజయానికి చిహ్నాం విజయదశమి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

*ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి*



చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నాంగా విజయదశమి పండుగను నిర్వహించుకుంటామని జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. శుక్రవారం జిల్లా ఆర్మడ్ రిజర్వు ప్రధాన కార్యాలయంలో ఎస్పీ కిరణ్ ఖరే దంపతులు దసరా పండుగను పురస్కరించుకొని ఆయుధాలు, వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సమాజంలో చెడును పారదోలేందుకు పోలీస్ విభాగం నిరంతరం కృషి చేస్తోందని ఎస్పీ పేర్కొన్నారు. పోలీసులకు ఆయుధాలతో ప్రత్యేక అనుభందం ఉంటుందని, పోలీసు వ్యవస్థలో ప్రతీవ్యక్తి ఆయుధాన్ని గౌరవిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. మనిషిని సురక్షితంగా గమ్యస్థానానికి చేరవేసే వాహనాలకు అంతే ప్రాధాన్యత ఉంటుందని, అందుకే ప్రతీఏటా విజయదశమి సందర్భంగా ఆయుధపూజ, వాహన పూజను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిరంతరం ప్రజాసేవలో ఉండే పోలీసులకు దుర్గాదేవి అనుగ్రహంతో విజయం వరించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులు, సిబ్బందికి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిఎస్పీ సంపత్ రావు, ఇన్స్పెక్టర్లు, నరేష్ కుమార్, వసంత్ కుమార్, నగేష్, కిరణ్, రత్నం, శ్రీకాంత్ జిల్లా పరిధిలోని ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## భరోసా ఇచ్చేందుకే ఆర్థిక సహాయం

*శాయంపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త*

కుటుంబంలో పెద్ద దిక్కును కోల్పోఇయన వారికి భరోసా ఇచ్చేందుకు ఆర్థిక సహాయం అందజేసినట్లు సంఘ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి బుర్రి మహేందర్ గజ్జి సురేందర్, తెలిపారు. జీవన జ్యోతి పొదుపు పరపతి పరస్పర సహాయక సహకార సంఘంలో సభ్యుడిగా ఉన్న గిరబోఇన రమణయ్య, ఇటీవల గుండెపోటుతో మరణించగా మృతుని కుమార్తెకు 40వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సంఘం అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి బుర్రి మహేందర్, గజ్జి సురేందర్, మాట్లాడుతూ జీవన జ్యోతి గణపతి సంఘంలో ఉన్న ప్రతి సభ్యునికి సంఘం అండగా ఉంటుందని, సంఘంలో ఉన్న సభ్యుడిని కోల్పోవడం బాదాకరమని అన్నారు. ఇటీవల గుండెపోటుతో మరణించిన మృతుని కుమార్తె సుస్మిత పేరుతో ఫిక్స్‌డిపాజిట్ చేసినట్లు తెలిపారు. పరపతి సంఘంలో ఉన్న ప్రతి సభ్యునికి అండగా ఉంటామని భరోసా కల్పించేందుకు ఆర్థిక సహాయం అందజేసినట్లు ఒక ప్రకటణలో తెలిపారు.

# ఇంటిగ్రేటేడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు

## మంత్రి కొండా సురేఖ శంకుస్థాపన

**పోచమ్మమైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త**

వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలోని ఖిలా వరంగల్ మండలం ఉర్సు రంగలీలా మైదానం వద్ద యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులకు శుక్రవార రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, శాసన మండలి ఉప సభాపతి బండా ప్రకాశ్, కలెక్టర్ డాక్టర్ సత్యశారదలతో కలసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి అసెంబ్లీ నియోకవర్గానికి సమీకృత గురుకఉలాలను ఏర్పాటు చేయడం మంచి విషయమన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో నాణ్యమైన విద్యను బోధించుటకు ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటేడ్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో 4వ తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్య బోధించడం జరుగుతుందన్నారు. 12 వ తరగతి వరకు విద్య బోధించడం వల్ల ఇతర వృత్తివిద్య కోర్సులు చేసే అవకాశం ఉందన్నారు. జిల్లాలో 1014 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా అందులో 39 రెసిడెన్షియల్ పాఠశాలల ఉన్నాయని, అందులో లక్షా14వేలమంది విద్యనభ్యసిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్లు, ఎన్సీడిసిఎల్, రెవెన్యూ, విద్యాశాఖ, సంబందిత శాఖల జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.












# బైక్ చెట్టును ఢీ కొని యువకుడు దుర్మరణం

### మరొక ముగ్గురు యువకులు తీవ్ర గాయాలతో వరంగల్ తరలింపు

### కాల యముడై రోడ్డుపై పడిన చెట్టు

### బొగోత హరితలో మేనేజర్‌గా పనిచేస్తున్న భూపతి

### గంగారం వచ్చి వెళ్తుండగా అర్ధరాత్రి దుర్ఘటన

### బంజర ఎల్లాపురం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**తాడ్వాయి, అక్టోబర్ 10, ప్రభాతవార్త:**

బైక్ వేగంగా నడపడంతో చెట్టును బలంగా ఢీ కొట్టిన సంఘటనలో యాలం భూపతి (35) దుర్మరణం చెందాడు. ఈ బైక్‌పై మరొక ముగ్గురు యువకులకు త్వీ గాయాలైనాయి. బుధవారం తెల్లవారు జామున ఈ సంఘటన చోటు చేసుకుంది. ప్రయాణికులు తెలిపిన విధంగా యాలం భూపతి అనే యువకుడు, తాడ్వాయికి చెందిన మరొక ముగ్గురు యువకులు కలిసి బైక్‌పై తాడ్వాయి నుండి రాత్రి గంగారం చేరారు. గంగారం చెరువు వద్ద సద్దుల బతుకమ్మ వేడుకలను తలకించేందుకు వెళ్లారు మధ్య రాత్రి దాటాక గంగారంలోనే కాలయాపన చేశారు. తెల్లవారు జామున 3. గంటల ప్రాంతంపతో బయలు దేరి బైక్‌ను వేగంగా నడుపుతూ వస్తున్నారు. ఆ రోజు రాత్రి వర్షం కురిసి గాలి దుమారానికి బంజర ఎల్లాపురం అవతల రోడ్డుపై చెట్టు పడింది. బంజర వద్దకు రాగానే వేగంతో అతివేగంగా వస్తున్న బైక్ రోడ్డుపై ప డి ఉన్న చెట్టును ఢీ కట్టింది. చీకటి ఉండటంతో ఏది కనిపించలేదు. బైక్ చెట్టును ఢీ కొని ఎగిరి అవతల పడింది. బైక్ నడుపుతున్న యాలం భూపతి బండిని వదిలేసి రోడ్డుపై 5 మీటర్ల ఎత్తుకు ఎగిరి రోడ్డుపై కింద పడ్డారు. తల వెనుక భాగం బలంగా గాయాలు తగిలాయి. రక్తపు మడుగులో కొట్టు మిట్టాడుతూ ప్రాణాలు వదిలనట్లు తెలుస్తుంది. మిగతా ముగ్గురు యువకులు కూడా ఎత్తును నుండి రోడ్డు పై పడటంతో స్పృహ కోల్పోయారు. అర్ధరాత్రి కావడంతో అర్ధరాత్రి కావడంతో ప్రయాణికులు రోడ్డుపై రాక పోవడంతో ఈ దుర్ఘటన ఎవరి కంట పడలేదు. మరుసటి రోజు అయిన శుక్రవారం ఉదయం 5. గంటలకు తాడ్వాయి నుండి కాటాపురం వెళ్తున్న ప్రయాణికులు చూసి తెలియజేశారు. తీవ్ర గాయాలైన మిగతా యువకులను చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో తరలించారు.



# కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం కృషి

### అత్యాధునిక వసతులతో మైలారంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల

### భూపాలపల్లి జిల్లాని టూరిజం హబ్‌గా తీర్చిదిద్దుతాం

### అమృత పథకం కింద కోటగుళ్ళకు 50 కోట్ల నిధులు కేటాయించేలా కృషి చేస్తాం

### ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే గండ్ర, కలెక్టర్

### ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్‌కు శంకుస్థాపన

**గణపురం, అక్టోబర్ 11, ప్రభాతవార్త:**

కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని, అత్యాధునిక వసతులతో మైలారంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మిస్తున్నామని ఎంపీ కడియం కావ్య అన్నారు. శుక్రవారం గణపురం మండలంలోని మైలారంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ పాఠశాల శంకుస్థాపన కార్యక్రమానికి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎంపీ కడియం కావ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు డా కడియం కావ్య మాట్లాడుతూ..ఇదొక గొప్ప కార్యక్రమమని అన్నారు. మేనిఫెస్టోలో ఇవ్వని అభివృద్ధి కార్యక్రమాలు కూడా చేపడుతున్నామని అన్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ వేయడంతోపాటు పదివేల ఉపాధ్యాయులు ఉద్యోగాలు చేపట్టామని అదొక పెద్ద సాహసమని తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్లపాటు ఎలాంటి ఉద్యోగాలు భర్తీ చేయలేదని ఈ ప్రభుత్వం అధికారం చేపట్టిన సంవత్సరంలోపే పదివేల టీచర్ పోస్టుల భర్తీ చేయడం చాలా సంతోషమని తెలిపారు. మొదటి దశలో 28 నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నామని అనంతరం అన్ని నియోజకవర్గాల్లో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు మంజూరుకు కృషి చేస్తానని తెలిపారు. నియోజకవర్గంలో జాతీయ రహదారులు నిర్మాణానికి కేంద్ర జాతీయ రహదారుల అధికారులతో మాట్లాడి నాలుగు వరుసల రోడ్డు నిర్మాణానికి 660 కోట్లు మంజూరుకు ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని, త్వరలోనే పలు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.కేంద్ర రవాణా శాఖ మంత్రితో నియోజకర్గంలో జాతీయ రహదారులు ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. ఈ నియోజక పరిధిలో సింగరేణి విద్యుత్ కేంద్రం ఉన్న ప్రాంతమని వెంకటేశ్వర స్వామి, పాండవుల గుట్ట గణపురం చెరువు అభివృద్ధికి నిధులు మంజూరుకు కృషి చేస్తానని తెలపారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్‌లో 2586 మంది విద్యార్థులు, 120 మంది ఉపాధ్యాయులు ఉంటారని, 21 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయులు ఉంటారని తెలపారు. ప్రజలకు ఇది బతుకమ్మ కానుకని, నిర్దేశించిన సమయంలోనే నిర్మించి తీరుతామని స్పష్టం చేశారు. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ పాఠశాలలు ఏర్పాటు చేయన్నుట్లు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. నాణ్యమైన విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మొదటి విడతగా 28 నియోజకవర్గాలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఏ వర్గాలకు సంబంధించిన విద్యార్థుల కాకుండా కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల విద్యార్థులకు ప్రవేశం ఉంటుందని తెలిపారు. 176 కోట్లతో ఇంటిగ్రేటెడ్ మోడల్ రెసిడెన్సియల్‌కు ప్రతిపాదనలు చేశారని 40 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించినట్లు తెలిపారు. గత పది సంవత్సరాలు నుండి హనుమకొండలో ఉన్న సాంఘిక డిగ్రీ కళాశాలకు 8 లక్షలు కిరాయి కడుతున్నామని, ఇలా గాంధీనగర్, లింగాల వంటి గురుకుల పాఠశాలలు ఇతర ప్రదేశాలలో నిర్వహిస్తున్నారని తెలిపారు. అందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంతర్జాతీయ ప్రమాణాలతో సమీకృత విద్యాలయాలు అన్ని హంగులతో నిర్మాణం చేపట్టేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. 40 ఎకరాల సువిశాల ప్రాంతంలో హైదరాబాద్ లోని లేని విధంగా ఒక ప్రక్క గణపురం చెరువు, మరొక ప్రక్క గుట్టలు, చుట్టూ ప్రకృతి అందాలతో ప్రశాంతమైన వాతావరణంలో రాబోయే తరాల వాళ్ళు చదువుకునే విధంగా పిల్లలకు మంచి విద్యను అందించేందుకు ఈ నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్ నిర్మాణం చేపట్టడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. 200 ఎకరాల్లో యూనివర్సిటి ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కోటగుళ్లు, నాపాక వెంకటేశ్వర స్వామి, అదేవిధంగా కొడవటంచ లక్ష్మి నరసింహాస్వామి, పాండవుల గుట్ట, చారిత్రాత్మకమైన కాకతీయుల నిర్మించిన దేవాలయాలను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయనున్నటు తెలిపారు. గత నెలలో గవర్నర్ కోటగుళ్ళు సందర్శించడం జరిగిందని, పాండవుల గుట్ట భారతదేశంలో అత్యంత ఎల్లోరా గుహలు కంటే పురాతన శిల్ప సంపద ఉన్నాయని తెలిపారు. మైలారం గుహలతో పాటు 5 ప్రాంతాలను పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయాలని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నియోజకవర్గనికి వచ్చిన సందర్భంగా 10 కోట్లు మంజూరు చేశారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుండి కోటగుళ్ళకు 50 కోట్ల రూపాయలు అమృత పథకం ద్వారా మంజూరుకు కృషి చేసి ఈ ప్రాంతాన్ని టూరిజం హబ్‌గా తయారు చేసేందుకు కేంద్ర ప్రభుతత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు ఆయన తెలిపారు. బుగులోను వెంకటేశ్వర స్వామికి రెండు కోట్లతో మెట్లు ఎక్కేందుకు, దిగేందుకు రెండు కోట్ల రూపాయల మంజూరు అయ్యాయన్నారు. గణపురం చెరువుకు పాండవుల గుట్టకు గణపురం చెరువులో బోటు షికారు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని దేశం, రాష్ట్ర ప్రజలు శుభకార్యాలు చేసుకునేందుకు బోటులో వందమంది ఫంక్షన్ చేసుకునే విధంగా చేపడుతున్నామని తెలిపారు. ప్రభుతం చారిత్రాత్మక నిర్ణయం ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణమని జిల్లా కలెక్టరన రాహుల్ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, బీసీ సంక్షేమ అధికారి శైలజ, ఆర్ అండ్ బి ఈఈ వెంకటేశ్వర్లు, డిపిఓ నారాయణ రావు, మార్కెట్ కమిటి చైర్మన్‌లు, సహకార సంఘాల చైర్మన్‌లు తదితరులు పాల్గొన్నారు.





# ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చారిత్రాత్మకం

- పదేళ్లలో కేసీఆర్ విద్యావ్యవస్థను భ్రష్టుపట్టించారు
- నాణ్యమైన విద్య అందించే ప్రయత్నం ఏనాడూ చేయలేదు
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

యంగ్ ఇండియ ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం చారిత్రాత్మకమైందని, త్వరలోనే స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో సీఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా స్కూల్‌శంకుస్థాపన అని నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ గత పదేళ్లలో మాజీ సీఎం కేసీఆర్ విద్యావ్యవస్థను పూర్తిస్థాయిలో భ్రష్టు పట్టించారని విమిర్శంచారు. నాణ్యమైనవిద్యను పేద విద్యార్థులకు అందించే ప్రయత్నం ఏనాడూ చేయలేదని మండిపడ్డారు. ఒక్కరోజు కూడా విద్యావ్యవస్థపై సమీక్ష నిర్వహించిన దాఖలాలు లేవన్నారు. ట్రిపుల్ ఐటీని సందర్శించిన కేటీఆర్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించలేదన్నారు. గత ప్రభుత్వంలో సొంత నిర్ణయాలు తీసుకునే అవకాశం ఎవరికి రాలేదన్నారు. నామినేటెడ్ పోస్టుల్లో పార్టీ పదవులలో సింహభాగం మొదటి కాంగ్రెస్ నాయకులకే అన్నారు. గ్రూపు రాజకీయాలకు నియోజకవర్గంలో తావులేదని ఈసందర్భంగా కడియం స్పష్టంచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలోని పేద బడుగు బలహీనవర్గాల విద్యార్థుల అభ్యున్నతికోసం కార్పోరేట్‌స్థాయి విద్యను అందించే దిశగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను రాష్ట్రవ్యాప్తంగా 28నియోజకవర్గాల్లో ఏర్పాటు చేయబోతున్నట్లు తెలియచేశారు. వీటిలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకులాలు కలిపి ఒకేచోట ఏర్పాటు చేయబోతున్నారని పేర్కొన్నారు. అన్నివర్గాల వారు కలిసి ఒకచోట ఓ కుటుంబంలో చదువుకునేలా ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో భవనాల నిర్మాణం జరుగుతుందన్నారు. కేవలం చదువుల పేరిట ఒత్తిడి సృష్టించే వాతావరణం కాకుండా క్రీడలు, వినోదం వంటివి విద్యార్థులకు అందిస్తామన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో త్వరలో ఎంతో చారిత్రాత్మకమైన యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాల శంకుస్థాపన కార్యక్రమాన్ని సీఎం చేతుల మీదుగా చేసుకోబోతున్నామని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. ఈసందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాలాభిషేకం చేశారు. అనంతరం నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియచేశారు. ఈపండగ అందరి కుటుంబాలలో ఆనందాన్ని నింపాలని ఆకాంక్షించారు. నియోజకవర్గంలో అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించే విధంగా దుర్గమ్మ వారి ఆశీస్సులు ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈకార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి, దేవరుప్పుల, తరిగొప్పుల, లింగాలఘణపురం

# రతన్ టాటా గొప్ప మహోన్నత మైన వ్యక్తి

*పాలకుర్తి, అక్టోబరు 11 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రంలో వేలాది పరిశ్రమలు పెట్టి లక్షలాదిమంది ఉపాధినిస్తూ లక్షలాదిమందికి విజయం అందిస్తున్న మహోన్నతమైన వ్యక్తి కీర్తిశేషులు రతన్‌టాటా అని మహాత్మా హెల్పింగ్ అండ్ వ్యవస్థాపకులు గంటా రవీందర్ అన్నారు. రాజీవ్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి కొవ్వొత్తులు వెలిగించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కరోనా సమయంలో రతన్‌టాటా సేవలు ఎన్నటికీ మరువలేవని అన్నారు. ఆయన మరణం భారతదేశ ఆర్థిక వ్యవస్థకు నిరుద్యోగ లోకానికి తీరని లోటు అన్నారు. రతన్‌టాటా జంతు ప్రేమికుడు, అజాత శత్రువు అంటూ ప్రజలు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ సభ్యులు పోతుగంటి నర్సయ్య, వీరమళ్ల బాబయ్య, తమ్మి మధు, లింగయ్య, యువచైతన్య యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డెక్కిన జనగామ ఎంసీహెచ్ ఆస్పత్రి కాంట్రాక్టు ఉద్యోగులు

- ఆరునెలలుగా జీతాలు లేక ఇబ్బందులు

*జనగామ టౌన్, అక్టోబరు 11 ప్రభాతవార్త :*



ఆరునెలల నుంచి చేస్తున్న పనికి జీతాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని జనగామ ఎంసీహెచ్ ఆస్పత్రి కాంట్రాక్టు ఉద్యోగులు రోడ్డెక్కారు. శుక్రవారం జనగామ జిల్లాకేంద్రంలోని చంపక్‌హిల్స్‌లోగల ఎంసీహెచ్‌లో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఆరునెలల నుంచి జీతాలు రాకపోవడంతో ఆస్పత్రి ముందు రోడ్డుపై బైఠాయించి ధర్నాచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆస్పత్రిలో గత మూడేళ్లుగా ఎంసీహెచ్ ఆస్పత్రిలో అరవైకి పైగా పారిశుధ్య కార్యక్రమంతోపాటు పలు పనులల్లో ఉద్యోగం చేస్తున్నామని, మూడేళ్లుగా జీతాలు సరిగా రావడంలేదని, కొంతమందికి మూడు నెలలనుంచి ఆరునెలల నుంచి జీతాలు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నా కూడా కాంట్రాక్టర్ పట్టించుకోవడం లేదన్నారు. తెల్లవారితే దసరా పండుగ ఉంది కానీ ఇంతవరకు కూడా మాకు ఒక్కనెల జీతం కూడా వేయలేదన్నారు. తమ పిల్లలకు ఫీజులు కూడా కట్టుకోలేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నామని, ప్రస్తుతం ఉన్న కాంట్రాక్టర్‌ను తొలగించి సక్రమంగా జీతాలు ఇచ్చే కాంట్రాక్టర్‌ను పెట్టాలని ఈసందర్భంగా వారు డిమాండ్‌చేశారు. ఆస్పత్రిలో పారిశుధ్య కార్యక్రమంలో రోజువారీ పనులు చేసుకునే వారమని, పరిస్థితులను అర్థం చేసుకుని కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ఈసందర్భంగా కోరుతున్నట్లు వారు ఆవేదన వ్యక్తంచేశారు. ఈవిషయమై కలెక్టర్‌కు కూడా వినతిపత్రం అందచేస్తామని ఔట్‌సోర్సింగ్ సిబ్బంది తెలియచేశారు. కార్యక్రమంలో ఔట్‌సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



# వీధికుక్కల దాడిలో విద్యార్థికి తీవ్రగాయాలు

*జనగామ టౌన్, అక్టోబరు 11 ప్రభాతవార్త :*



జనగామ పట్టణంలో వీధికుక్కల దాడిలో చిన్నారి విద్యార్థి తీవ్రంగా గాయపడిన సంఘటన శుక్రవారం సాయంత్రం నెలకొంది. సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.. జనగామ పట్టణంలోని ఇండస్ట్రియల్ ఏరియాకు చెందిన ఒకటవ తరగతి చదువుతున్న మాదంశెట్టి మహోన్నత్ (7) ఇంటిబయట ఆడుకుంటుండగా ఆకస్మాత్తుగా వీధికుక్కలు దాడిచేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. ఈసందర్భంగా వెంటనే కుటుంబ సభ్యులు మహోన్నత్‌ను చికిత్స నిమిత్తం జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించారు. జనగామ పట్టణంలో అన్నివార్డులలో కూడా వీధికుక్కలు స్వైరవిహారం చేస్తున్నా అధికారులు మాత్రం ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. సాయంత్రం వేల అయ్యిందంటే చాలు చిన్నాపెద్దా బయటకు వెళ్లాలంటేనే జంకుతున్నారు. వీధులలో బైక్‌లపై వెళ్లేవారిని సైతం వదలకుండా వారివెంట పడుతుండడంతో భయాందోళనకు గురవుతున్నట్లు తెలిపారు. సంఘటనలు జరిగినప్పుడు మాత్రమే స్పందిస్తున్న అధికారులు ఆ తరువాత పట్టీపట్టనట్లు వ్యవహరించడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. వీధులలో పదులసంఖ్యల్లో కుక్కలు స్వైర విహారంతో చిన్నారులను గాయపరుస్తుండడంపట్ల అధికారులు, ప్రజాప్రతి నిధుల పనితీరుపట్ల ప్రజలు అసహనం వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా మున్సి పల్ అధికారులు వీధులలో సంచరిస్తూ చిన్నారులను గాయపరుస్తున్న వీధికుక్కలపట్ల చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# చీరలు, మెమోంటోలు అందచేసిన పొన్నాల నాగరాజు

*రఘునాథపల్లి, అక్టోబరు 11 ప్రభాతవార్త :*



రఘునాథపల్లి మండలం మండలగూడెం గ్రామంలో అంగరంగ వైభవంగా జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో ప్రతీ సంవత్సరం లాగే ఈసంవత్సరం కూడా ఆకర్షణీయంగా ఉన్న బతుకమ్మలను ఎంపికచేసి ఆ మహిళా సోదరీమణులకు మెమెంటోలు, చీరలను సామాజిక కార్యకర్త పొన్నాల నాగరాజు బహుమతులు పంపిణీచేశారు. ప్రథమ బహుమతిని దుంప రేణుక, గాదె సిద్దెంకి వసంత, బోనాసి అరుణ, మడుపు గాయత్రి, ఉత్తెపుఉమారాణి ఎంపికయ్యారు. ద్వితీయ బహుమతి పల్లపు అంజమ్మ, గాదె సిద్దెంకి హరిత, కొత్తపల్లి శోభ, పుప్పాల రమాదేవి, డ్యాగల సత్తెమ్మ బహుమతులు పొందారు. తృతీయ బహుమతి పల్లపు భాగ్య, గాదె సిద్దెంకి కవిత, బోనాసి ఎలేంద్ర, మడికంటి అరుణ, బోయిని కవిత, పొందారు. ఉత్తమ బతుకమ్మ పాటల గాయకురాలుగా మద్దెల బాలమణి, కొట్టె వెంకటమ్మ, గనిపాక యాదలక్ష్మీ, మడుపు దేవేంద్ర, డ్యాగల మల్లమ్మ బహుమతులు పొందారు. గత తొమ్మిదేళ్ల నుంచి బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా ప్రతీ సందర్భంగా పొన్నాలనాగరాజు అందచేస్తున్నారు. ఉత్సవంలో పాల్గొన్న అందరికి సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు.

# వీధి కుక్కలు, కోతుల దాడులను అరికట్టడంలో వైఫల్యం

*జనగామటౌన్, అక్టోబరు 11 ప్రభాతవార్త :*

జనగామ పట్టణంలో రోజురోజుకు గుంపులుగుంపులుగా పెరిగిపోతున్న కుక్కలు, కోతులతో జనగామ పట్టణ ప్రజలు భయం గుప్పిట నివసిస్తున్నారని, కుక్కలను, కోతులను నివారించడంలో మున్సిపల్ కమిషనర్ పూర్తిగా వైఫల్యం చెందారని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి అన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, మహిళలపై దాడిచేస్తున్నాయని, ఆ సమయంలో ఎవరైనా వాటిని నిరోధిస్తే తప్పా విడిచి పెట్టడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. జనగామ పట్టణంలో ఏ వార్డులో చూసినా గుంపులు గుంపులుగా సంచరిస్తూ దాడులకు దిగబడుతున్నాయని వీటిని నిరోధించాలని ప్రజలు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా మున్సి పాలిటీ పాలకమండలి పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. ప్రజాసమస్యలు గాలికి వదిలేసి వారికి వచ్చే కమిషన్లపైనే దృష్టిపెడుతున్నారు తప్ప కుక్కలను కోతులను నివారించకపోవడం ఫలితంగా ప్రజలు జంతువుల బారినపడి బలవుతున్నారు. శుక్రవారం ఇండస్ట్రియల్ ఏరియాకు చెందిన మాదంశెట్టి రాము కుమారుడు మహోన్నత్ ఇంటిముందు సైకిల్ తొక్కుతుండగా కుక్కలు దాడిచేయడంపట్ల ఆందోళన వ్యక్తంచేశారు. మహోన్నత్‌కు ప్రభుత్వం మెరుగైన వైద్యచికిత్స అందించాలని ఈసందర్భంగా డిమాండ్‌చేశారు. ఇప్పటికైనా జనగామ అదనపు కలెక్టరన పింకేష్‌కుమార్ జోక్యం చేసుకుని జనగామ పట్టణంలో కోతులు, కుక్కల బెడద నుంచి ప్రజలకు రక్షణ కల్పించాలని కోరారు.

# మహిషాసుర మర్థిని అవతరాంలో ఘనంగా పూజలు

*నర్సంపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త*

పదో వార్డులోని పోచమ్మ ఆలయంలో దుర్గామాత అమ్మవారి పూజా కార్యక్రమం మహిషాసుర మర్థిని అవతారంలో ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణ నియోజకవర్గం వార్డులోని ప్రజలందరు సకల జనులు సౌభ్యాగంగా అష్టశ్వర్యాలతో విద్యబుద్ధితో ఉద్యోగ సమృద్ధి పాడిపంటలతో సకల జనులు ఆనందంగా సుఖసంతోషాలతో ఉండాలని పోచమ్మతల్లి మహిళ ఉత్సవ కమిటీ వేదపండితులు నిశాంత్ శర్మ అయ్యగారిచే నిర్వహించారు. తదనంతరం ముదిరాజ్‌కుల పెద్దలు వరంగల్ రోడ్డులోని పెద్దమ ఆలయంలో మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించగా ఆ కార్యక్రమాన్ని ప్రారంభించి ఇలాంటి భక్తి



భావనతో ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి కొనసాగించడం చాలా ఆనందకరం శుభదాయకరమని కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల పెద్దలు పోలబోయిన మురళీధర్, ముత్యాల సతీష్, దండు రాజు, ఎదురబోయిన రామస్వామి, జినుకుల రాజు, లక్కల నరేందర్, గుట్ట రత్నం వార్డులోని అమ్మవారి భక్తులు నాగిశెట్టి ప్రథీత, ప్రవీణ్, రావిళ్ల పద్మజా, తాళ్లపల్లి కళ్యాణి, మామిడాల యాదమ్మ, మామిడాల కవిత, అదర్‌సండే రమాదేవి, కొలిమెర్ల రాదిక, వలుస శారద కోల పద్మ, పోతులూరి విజయలక్ష్మి, బిట్ల రమ్య, వేముల సునిత, పామునూరి స్వరూప రాళ్లబండి సరోజన సూత్రపు సరిత, రావుల స్వరూప, పోశాల కవిత, ద్యాగల ప్రియాంక, దేశిని సంఘవి, మామిడాల సరోజన తదితరులు పాల్గొన్నారు.




## ప్రజాబందువు రతన్‌టాటాకి శ్రద్ధాంజలి ఘటించిన బట్టల వర్తక సంఘం

*నర్సంపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త*



నర్సంపేట పట్టణ బట్టల వర్తక సంఘం ఆధ్వర్యంలో ప్రజా బంధువు రతన్‌టాటాకి అధ్యక్షులు కూచన రవీందర్ ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి ఘటించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టాటా అంటేనే ట్రస్ట్, విలువలతో కూడిన వ్యాపారం చేస్తూ వ్యాపారం అంటే కేవలం ఆదాయం మాత్రమే కాదని అభిమానం ఆత్మీయత అని నిరూపిస్తూ భారతీయుల గుండెల్లో చెరగని ముద్రవేసిన గొప్ప వ్యాపారవేత్త నిరాడంబరతకు నిలువెత్తు నిదర్శనం, దేశం సంకట స్థితిలో ఉన్నప్పుడు అన్ని మరిచి ఆపన్న హస్తాన్ని అందించే అచంచల దేశభక్తుడు. తన పేరులో మాత్రమే రత్నం కాదు తానే ఓ మేలి రత్నం. రోజు శాశ్వతంగా నిజమైన రత్నంను మనం కోల్పోయాము. భారతదేశము ఎప్పటికి మర్చిపోలేని దిగ్గనం రతన్‌టాటా అన్నారు. పేద మధ్యతరతి వాళ్ల కష్టాలను దూరం చేయడమే వ్యాసారమని, ఆదాయం కంటే ఆత్మ సంతృప్తి గొప్పదని నమ్మే మంచి మనసుతో కొట్లాడి భారతీయుల హృదయాలను దోచుకొని గొప్ప లాభాన్ని సంపాదించి ఆ భగవంతుడే ఆశర్చర్యపోయే ప్రేమాభిమానాల మూటలు వెంటబెట్టుకొని వెళ్లిన సిసలైన భారతరత్నం టాటా అని అన్నారు.వారికీ కన్నీటి వీడ్కోలు పలకడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బింగి ఉపేందర్, సామల సత్యం, బాల్నె జగన్, అపరాదపు కమల్, బింగి నరేష్, అపరాదపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కుంకుమ అర్చన పూజ

*చెన్నారావుపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త*

మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో శుక్రవారం కుంకుమ అర్చన పూజ వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేవిశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గ్రామంలో యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహం వద్ద భక్తులు పూజలు నిర్వహించారు. పూజారి గణేష్ శాస్త్రి ఆధ్వర్యంలో చేపట్టిన కుంకుమార్చన పూజకు మహిళలు తరలివచ్చి దుర్గామాతను దర్శించుకున్నారు. పిల్లా పాపలతో కుటుంబ సభ్యులంతా చల్లంగా ఉండాలంటూ వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ తూటి పావని, మహిళలు పాల్గొన్నారు.



## దసరా ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

*నల్లబెల్లి, అక్టోబర్ 11, ప్రభాతవార్త*



నేడు జరిగే దసరా ఉత్సవాలు రాజకీయాలకు అతీతంగా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని నల్లబెల్లి గ్రామ ప్రజలకు స్థానిక తహసీల్దార్ ప్రత్యేకాధికారి ముప్పు కృష్ణ, నర్సంపేట గ్రామీణ సిఐ సాయిరమణ సూచించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణంలో గ్రామ ప్రత్యేకాధికారి, తహసీల్దార్ ముప్పు కృష్ణ అధ్యక్షతన గ్రామాభివృద్ధి కమిటి పాలకవర్గంతో పాటు వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలతో తహసీల్దార్, గ్రామీణ సిఐ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ గ్రామీణ సిఐలు మాట్లాడుతూ గ్రామాలలో ప్రశాంత వాతావరణ నెలకొనే విధంగా మన సంస్కృతి సాంప్రదాయాలలో భాగంగా నిర్వహించుకునే పండుగలు స్నేహ సంబంధాలతోనే జరుపుకోవాలని సమాజంలోని ప్రజలకు సమస్యలు సృష్టించే విధంగా ఘర్షణలు అలజడులు చేయరాదని ఆయన సూచించారు. దసరా వేడుకల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు పాల్పడిన అటు అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు, విపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలపై చట్టపరమైన చర్యలు కఠినంగా తీసుకుంటామని హెచ్చరించారు. యువత పక్కదారికి వెళ్లకుండా క్రమశిక్షణతో మెదిలి దసరా సంబురాలను శాంతియుతంగా జరుపుకోవాలని ఆయన సూచించారు. కావాలని ఘర్షణ వాతావరణాన్ని సృష్టిస్తే పోలీసు ఉన్నతాధికారుల ఆదేశానుసారం పోలీసులు మర్యాదలు తప్పవని, చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అనంతరం గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులను వివిధ పార్టీ నాయకులను, తహసీల్దార్, సిఐ సమన్వయ పరిచి శాంతియుత వాతావరణంలో ముందుకు సాగాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక ఎస్ఐ ప్రశాంత్‌బాబు, గ్రామస్తులు, గ్రామాభివృద్ధి కమిటీ పాలకమండలి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మల్లయ్య మృతి చెందడం విచారకరం

*చెన్నారావుపేట, అక్టోబర్ 11, ప్రభ్యాతవార్త*



మండల మల్లయ్య అకాల మరణం చెందడం విషాదకరమని మాజీ వైస్ ఎంపిపి కంది కృష్ణారెడ్డి అన్నారు. చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన మండల మల్లయ్య రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు విషయం తెలుసుకున్న మాజీ వైస్ ఎంపిపి కంది కృష్ణారెడ్డి, మృతదేశంపై పూలమాల వేసి నివాళ్లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. నిత్యం వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాదించే మల్లయ్య ఇలా ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరమన్నారు. ఆయన కుటుంబానికి తాము అండగా ఉంటామన్నారు.

## మృతుని కుటుంబానికి స్నేహితుల చేయూత

*ఖానాపురం, అక్టోబర్ 11, ప్రభాతవార్త*



మండలంలోని బుదరావుపేట గ్రామానికి చెందిన చాగంటి రాజేందర్ గత కొన్ని రోజుల క్రితం మృతిచెందగా వారి కుటుంబం కడు పేదరికంలో ఉండగా వారికి తన మిత్రులు ఎస్సెస్సీ 2002-2003 వ సంవత్సరానికి చెందిన వారు రూ.18516 రూపాయలను ఆర్థిక సాయం అందించారు.

## బాలుడి ప్రాణాలు కాపాడిన మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్

**-స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో సన్మానం**

*నర్సంపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త*



నర్సంపేట మున్సిపాలిటీ శానీటరీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు రాత్రి అంగడి సెంటర్‌లో జరుగుతున్న బతుకమ్మ ఉత్సవాల్లో తన విధులు నిర్వహిస్తున్న క్రమంలో బతుకమ్మలను నిమజ్జనం చేస్తున్న సమయంలో కాలువలో నీల్లు నిండుగా ఉన్నాయి. అనుకోకుండా అటుపక్కన ఒక బాలుడు ఆ కాలువ లోతులో పడి మునిగిపోయి చేతులు పైకి ఉండటం చూసిన శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు వెంటనే కాలువలో దూకి బాలుడి ప్రాణాలను రక్షించాడు. విషయం తెలుసుకున్న స్వచ్ఛంద సంస్థల బాధ్యులు వారిని మున్సిపల్ ఆఫీసులో ఘనంగా శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు గిరగాని సుదర్శన్ ఎన్ఎస్ఆర్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు ఎర్రబోయిన రాజశేఖర్, స్వచ్ఛంద సంస్థల సభ్యులు తొగరు దేవేందర్, పాలడుగుల నాగరాజు, మున్సిపల్ ఉద్యోగులు, అశోక్ కుమార్, నరసింహస్వామి, సదయ్య, కాట శ్రీనివాస్, రవీందర్, బాబు, కర్ణాకర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## దుగ్గొండిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు

*దుగ్గొండి, అక్టోబర్ 11, ప్రభాతవార్త*

దుగ్గొండి మండల కేంద్రంలో, తిమ్మంపేట శ్రీ యోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మహిశాసుర వర్ధిని అవతారంలో అమ్మవారు దర్శనం ఇచ్చారు. భక్తులు అంగరంగ వైభవంగా పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పూజలు రాము, భరద్వాజ్, కడివెండి శివశర్మ, భక్తులు రాజేష్, అజయ్, పవన్, భగవాన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# దుర్గామాత ఆశీస్సులు జిల్లా ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా**

**కలెక్టర్ రాహుల్ శర్మ**

**-జిల్లా ప్రజలకు విజయదశమి**

**శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్**

*ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా ప్రజలందరికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. దుర్గామాత ఆశీస్సులు ఎల్లవేళలా జిల్లా ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ పండుగ ప్రజలందరి జీవితాల్లో ఆనందం, సంతోషం సుఖశాంతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. 9 రోజుల పాటు ఆడబిడ్డలు వివిధ రకాల పూలను బతుకమ్మలుగా పేర్చి ఆట, పాటలు, కోలాటాలతో సాంప్రదాయాలను, ఆచారాలను పాటిస్తూ ఎంతో వైభవంగా జరుపుకున్నారని అన్నారు. పువ్వులతో, ప్రకృతితో..ప్రకృతి స్వరూపిణి ప్రాణాధారానికి



మూలమైన నీటికి సంబంధం కలిగిన పంచభూతాత్మకమైన పండుగని, సబ్బండవర్గాలు ప్రకృతితో మమేకమైన పండుగ బతుకమ్మ అని అమ్మవారి ఆశీస్సులు మనందరిపై ఎల్లవేళలా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులతో అభివృద్ధిలో మన జిల్లా అగ్రగామిగా నిలవాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు రాహుల్ శర్మ తెలిపారు.

జయశంకర్ వార్త
జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## గీత కార్మికులు రక్షణ కోసమే కాటమయ్య రక్షణ కిట్లు - ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



*కొత్తగూడెం, అక్టోబర్ 11 - ప్రభాతవార్త:*

విధి నిర్వహణలో గీత కార్మికులకు ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా రక్షణ కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కాటమయ్య రక్షణ కిట్లను పంపిణీ చేస్తోందని, ప్రతీ కార్మికుడు కిట్ల పంపిణీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. నియోజకవర్గ పరిధిలోని 25 మంది శిక్షణ పూర్తి చేసుకున్న



లబ్ధిదారులకు మంజూరైన రూ.3.5 లక్షల విలువ చేసే కాటమయ్య కిట్లను శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో కల్లుగీత సొసైటీలను అప్పటి ప్రభుత్వం రద్దు చేసిందని, దీంతో కార్మికులకు ఎక్సైజ్ శాఖ నుంచి గుర్తింపు కార్డు జారీ అయ్యే పరిస్థితి లేకుండా పోతోందని అన్నారు. గుర్తింపు కార్డులు లేకపోవడం వల్ల బీమా, పరిహారం, ఇతర సంక్షేమ పథకాలకు కార్మికులు అర్హత కోల్పోతున్నారన్నారు. తక్షణమే రద్దు చేసిన సొసైటీలను మంజూరు చేయాలని ఎక్సైజ్ శాఖకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీపీఐ కార్యదర్శి సాబీర్‌పాషా, బీసీ సంక్షేమశాఖ అధికారి ఇందిరా, ఎక్సైజ్ సీఐ జయశ్రీ, గీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, సాంబయ్య, నర్సింహారావు, లగడపాటిరమేష్ పాల్గొన్నారు.

## భవాని మాతకు పట్టు వస్త్రాలు సమర్పించిన నార్కోటిక్ బ్యూరో ఎస్పీ పోతరాజు సాయి చైతన్య

*గణపురం, అక్టోబర్ 11, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల భవాని మాతకు దేవి శరన్నవరాత్రులను పురస్కరించుకొని శుక్రవారం తెలంగాణ నార్కోటిక్ బ్యూరో ఎస్పీ పోతరాజు సాయి చైతన్య కీర్తి దంపతులు అమ్మవారికి పట్టు వస్త్రాలు చీరె సారె సమర్పించారు. గత మూడు సంవత్సరాలుగా ప్రతి ఏడు దేవి శరన్నవరాత్రుల సందర్భంగా సాయి చైతన్య కీర్తి దంపతులు పట్టు వస్త్రాలను సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించిన సాయి చైతన్య కీర్తి దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## ఘనంగా నగరంపల్లిలో గ్రామ దేవతలకు పూజలు

*గణపురం, అక్టోబర్ 11, ప్రభాతవార్త*



మండలంలోని నగరంపల్లిలో యాదవ సంఘం ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం గ్రామ దేవతలకు పూజలు నిర్వహించారు. ప్రతి ఏడు శరన్నవరాత్రి ఉత్సరాల సందర్భంగా గ్రామదేవతలకు అభిషేకం నిర్వహించి పట్టు వస్త్రాలను సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. గ్రామదేవతల పూజల సందర్భంగా గొర్రె లక్ష్మి, ఎల్లేశ్వర్ దంపతులు గ్రామ దేవతలకు పట్టు వస్త్రాలను సమర్పించారు. ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా గ్రామ దేవతలకు మొక్కులు చెల్లించారు. ఈ పూజా కార్యక్రమాలను అర్చకులు శాస్త్రి ఆధ్వర్యంలో నిర్వహించారు.

## అంత్యక్రియలో పాల్గొన్న ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్

*మల్హర్‌రావు, అక్టోబర్ 11, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో బొబ్బిలి కౌసల్య గురువారం రాత్రి మృతి చెందగా శుక్రవారం నిర్వహించిన అంతిమ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్, భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డి పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవచేసిన కీశే. బొబ్బిలి ముత్తిలింగం భార్యగా, కీశే. బొబ్బిలి సమ్మయ్య తల్లిగా గుర్తింపు పొందిన కౌసల్య మరణం బాధాకరమన్నారు. ఈ సందర్భంగా మృతురాలి మనవడు కాంగ్రెస్ యువనాయకుడు బొబ్బిలి రాజును చైర్మన్‌తో పాటు మండల కాంగ్రెస్ నాయకులు ఓదార్చారు.వారివెంట మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్‌రావు, పిఏసిఎస్ వైస్ చైర్మన్ మల్క సూర్యప్రకాష్ రావు, కాంగ్రెస్ నాయకులు సాగర్ రెడ్డి, సత్యం, దన్నపునేని అశోక్ రావు, సురేష్ రావు, మాజీ ఉపసర్పంచ్ ఇందారపు చంద్రయ్య, కేసరపు చంద్రయ్య, మాజీ వార్డు సభ్యులు బండి స్వామి, పుప్పాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## మండల వాసికి దక్కిన ఎంబీబీఎస్ సీటు



*లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 11 - ప్రభాతవార్త:*

మండలంలోని కారుకొండ పంచాయతీ గౌండ్ల రామవరంకు చెందిన మాచర్ల సాద్విక్‌కు ఎంబీబీఎస్‌లో సీటు వచ్చింది. లక్ష్మీదేవిపల్లిలోని కృష్ణవేణి జూనియర్ కాలేజీలో సాద్విక్ ఇంటర్ పూర్తి చేశాడు. ఈ సందర్భంగా సీటు సాధించిన సాద్విక్‌ను విద్యాసంస్థల డైరెక్టర్ మాచవరపు కోటేశ్వరరావు .

## హెడ్డాఫీస్‌లో ఉజ్వల సింగరేణి - ఉద్యోగుల పాత్రపై అవగాహన

*కొత్తగూడెం, అక్టోబర్ 11 - ప్రభాతవార్త:*





సింగరేణి సంస్థ స్థితిగతులు, బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత లాభాల్లో వృద్ధి, వివిధ రంగాల్లో విస్తరణ అంశాలు భవిష్యత్తు ప్రణాళికలు వంటివి ప్రతీ ఒక్క ఉద్యోగికి అవగాహన కల్పించాలనే అన్ని ఏరియాల్లో ఉజ్వల సింగరేణి - ఉద్యోగుల పాత్ర అవగాహన కల్పించే కార్యక్రమాల్లో శుక్రవారం సింగరేణి హెడ్డాఫీస్‌లో అవగాహన కార్యక్రమం, అనంతరం విందు భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా ఎంపీ రఘురాంరెడ్డి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావులు పాల్గొన్నారు. వారికి డైరెక్టర్లు సత్యనారాయణ రావు, వెంకటేశ్వరరెడ్డిలు పాల్గొని పుష్పగుచ్చాలు అందజేసి సాదర స్వాగతం పలికారు.ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ... దక్షిన భారతదేశంకి వెలుగులు కురిపించిన సంస్థగా సింగరేణికి వంద సంవత్సరాలకు పైగా మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్నాయని, అలాంటి సింగరేణి సంస్థ భవిష్యత్తులో కూడా అదే విధంగా ఎక్కువగా మంచి కార్మికులు ఉండేలా సంస్థని అభివృద్ధి పథంలో నడిపించాలని, ఉపరితల గనుల వలె భూగర్భ గనులను కూడా లాభాల్లోకి తీసుకురావడానికి ప్రతీ ఒక్క ఉద్యోగి కృషి చేయాలని అన్నారు., జీఎం ఎంఎస్ సురేష్‌బాబు, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, ఏఐటీయూసీ నుంచి రాజ్‌కుమార్, త్యాగరాజన్, శేషయ్య, సీఎంఓఏఐ అధ్యక్షుడు విజయభాస్కర్‌రెడ్డి, జీఎంలు ఫిట్జరాల్డ్ జేసురత్నం, సుబ్బారావు, ఎం. సుబ్బారావు, కవితా నాయుడు, మనోహర్, సామ్యూల్ సుధాకర్‌లు పాల్గొన్నారు.

## మహిషాసుర మర్ధని దేవిగా అమ్మవారు

*రుద్రంపూర్, అక్టోబర్ 11 - ప్రభాతవార్త:*



దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 9వ రోజు అమ్మవారు మహిషాసుర మర్ధని దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. జేవీఆర్‌ఓసీ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారికి పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాస్, ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

## తపాలా శాఖ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

*లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 11 - ప్రభాతవార్త:*



తపాలా శాఖ ద్వారా అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కొత్తగూడెం సబ్ డివిజన్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ రంజిత్‌కుమార్ చౌదరి అన్నారు. సబ్ డివిజన్ పరిధిలోని చాతకొండ సాటివారిగూడెం, లోతువాగు, చాతకొండ బ్రాంచ్ పోస్టాఫీస్‌ల పరిధిలోని గ్రామ న రవజలకు సమావేశాలు నిర్వహించారు. పోస్టాఫీస్‌లలో ఎన్నో పథకాలతో పాటుగా బీమాకు సంబంధించిన ఎన్నో పాలసీలు ఉన్నాయని, అన్ని ప్రజానీకం వాటి గురించి పూర్తిగా అవగాహన చేసుకొని మీ సొమ్ముకు పోస్టాఫీస్‌లో పొదుపు చేసుకోవడం ద్వారా భద్రతతో పాటు ఆకర్షణీయమైన వడ్డీ రేటు పొందవచ్చని అన్నారు. పోస్టాఫీస్‌లో ఆర్‌డీ, ఎస్‌బీ, ఎన్ఎస్ఏ, పీపీఎఫ్, కేవీపీ టీడీ, ఎస్‌సీఎస్ఎస్, ఎన్ఎస్‌సీ లాంటి ఎన్నో పొదుపు పథకాలు, ఆర్‌పీఎల్‌టీ, పీఎల్‌టీ లాంటి బీమా పథకాలు ఉన్నాయని, వాటిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మెయిల్ ఓవర్ సీర్ సత్యనారాయణ, శ్రీనివాస్, వెంకన్న, రామవరం సబ్ ఆఫీస్ పరిధిలోని పనిచేసే జీడీఎస్ స్టాఫ్ పాల్గొన్నారు.,

## జిల్లా ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్

మహబూబాబాద్,అక్టోబర్11,ప్రభాతవార్త:



విజయ దశమి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రజలకు కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాంస్కృతి సాంప్రదాయాలు చాలా గొప్పవని, పూలను పూజించే సంస్కృతి కేవలం తెలంగాణలోనే ఉందన్నారు. మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో బతుకమ్మ వేడుకలను నిర్వహించుకున్నారు. విజయదశమి సందర్భంగా జిల్లా ప్రజలు వారు కొరుకున్న రంగాల్లో విజయం సాదించాలని, ఆహ్లాదకరమైన వాతావరణంలో దసరా పండుగ జరుపుకోవాలని తెలిపారు.

## మెడల్స్ సాదించిన పోలీస్‌లను అభినందించిన ఎస్పి

మహబూబాబాద్,అక్టోబర్11,ప్రభాతవార్త:



ఈ నెల 3,4తేదీల్లో భద్రాద్రి కొత్తగూడెం జోనల్ పోలీస్ డ్యూటీ మీట్‌లో జిల్లా పోలీసులకు పలు పథకాలను సాదించారు. ఈ సందర్భంగా శుక్రవారం పథకాలు సాదించిన బాంబ్‌స్క్వాడ్‌లో పథకాలు సాదించిన రామయ్య-2గోల్డ్, అంజయ్య-1గోల్డ్, నగేష్-1గోల్డ్, మహేష్-1గోల్డ్, బ్రాంజ్-1, యాకయ్య-1గోల్డ్, వెంకటయ్య-2బ్రాంజ్‌తో చాంపియన్ షిప్, ఫోరెన్సిక్ మెడికల్ క్రైమ్ ఫొటోగ్రఫి విభాగంలో ఎస్సై రమాదేవి-1 సిల్వర్, క్రైమ్ ఇన్విస్టిగేషన్ శ్రీక -1బ్రాంజ్, కంప్యూటర్ అవేర్నెస్‌లో శ్రీకాంత్-1గోల్డ్, ఆఫిస్ ఆటోమేషన్ శ్రీకాంత్-1బ్రాంచ్, బబ్బుర్ వేషన్ టెస్ట్ శ్రీకాంత్-1గోల్డ్, నార్కోటిక్ డాగ్ శివరాజ్-1సిల్వర్, పోలీస్ పొట్రైట్ మధు-1బ్రాంజ్‌లు గెలుచుకోగా వారిని జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పి శ్రీనివాస్, ఆర్.ఐలు అనిల్, సోములు, సిబ్బంది పాల్గొన్నారు.

## బాలాజిపేటలో బతుకమ్మ విగ్రహం ఏర్పాటు

బయ్యారం,అక్టోబర్11,ప్రభాతవార్త:



మండలంలోని బాలాజిపేట గ్రామంలో పెద్దమ్మతల్లి దేవాలయం సమీపంలోని వరదయ్య కుంట చెరువుకట్ట వద్ద ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బయ్యారం ఎస్సై తిరుపతి బతుకమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ బతుకమ్మ తల్లి తెలంగాణ ప్రజలందరి ఆరాధ్య దైవం అన్నారు. మహిళలకు ప్రత్యేకమైన పండగు బతుకమ్మ అని ఇది తెలంగాణ సంస్కృతికి ప్రతీక అన్నారు. విగ్రహ ఏర్పాటుకు సహకరించిన దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో తోకల వెంకన్న, వీరన్న, యాకాంబ్రం, సురేష్, రమేష్, వేణు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మహిషాసుర మర్ధిని అవతారంలో దుర్గామాత

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,అక్టోబర్11,ప్రభాతవార్త:



మున్సిపాలిటి పరిధిలో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారు 8వ రోజు మహిషాసుర మర్ధిని అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్‌చైర్మన్ మార్నేని వెంకన్న-కళావతి దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మార్నేని కిరణ్‌కుమార్, భవాని, సల్వాయి దిలీప్‌ఉమార్, సాత్విక్, స్వర్ణలత, రాజ్యలక్ష్మి, దినేష్, విష్ణు, సురేష్, రామకృష్ణ, సన్ని, వంశీ, చందు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవేటవెంకటేశ్వరస్వామి వారి నూతన ధ్వజస్థంభ ప్రతిష్టమహోత్సవము

-అక్టోబర్13వతేది నుండి 16వ తేది వరకు

### ధ్వజస్థంభ మహోత్సవ కార్యక్రమాలు

గార్ల, అక్టోబర్11 ప్రభాతవార్త:




శ్రీతిరుమల తిరుపతిలో వెలసిన సాక్షాత్తు ఏడుకొండల శ్రీవెంకటేశ్వర స్వామి స్వయాన వేటమార్గాన వచ్చి మండల పరిధి మర్రిగూడెం గ్రామ సమీపాన శ్రీపురంలో వెలసిన భూదేవి, శ్రీదేవి సమేత శ్రీవేటవెంకటేశ్వరస్వామి వారి నూతన ధ్వజస్థంభ మహోత్సవం ఈనెల 13వ తేది నుండి 16వ తేదివరకు ఆలయ అర్చకులు రామాయణం అచ్చుతాచార్యులు పండిత బృందంచే అంగరంగ వైభవంగా నిర్వహించబడునని ఆలయ కార్యనిర్వహణ అధికారిని ఆర్.సమత, ఆలయ అర్చకులు తెలిపారు. 13న ఆదివారం సాయంత్రం గం.4లకు గార్ల నుండి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేటవెంకటేశ్వరస్వామి మర్రిగూడెంకు బయలుదేరును. గం.6.30ల నుండి శ్రీవిష్యక్సేన ఆరాధన, వాసుదేవ పున్యాహవచనము, రక్షాబంధనము, ఋత్వికరణము, మృత్సంగ్రహనము, అంకురార్పణము, జ్యోతి ప్రజ్వల్వన, మహాకుంభ, ఉపకుంభ స్థాపనలు, నివేధన, మంగళశాసనము, తీర్థప్రసాదగోష్టి. 14న సోమవారం ఉ.గం.6ల నుండి గం.8.30 వరకు నిత్య ఆరాధన, అర్చనలు, సేవాకాలం, బాల బోగము. ఉ.గం.9ల నుండి యాగశాల ప్రవేశము, మూర్తికుంభ ఆవాహన చతుస్థానార్చన, మూలమంత్ర, మూర్తిమంత్ర జపములు ప్రారంభం. అగ్నిప్రతిష్ట, యజ్ఞప్రారంభం. విశేషహవనములు, వాస్తుపూజ పర్యగ్నికరణము, ధ్వజస్థంభమునకు నవకలశాభిషేకము, మృత్తికాధివాసము, నిత్యలఘుపూర్ణాహుతి నివేధన, మంగళాశాసనము, చాత్మర, తీర్థప్రసాద గోష్టి. సాయంత్రం గం.5.30ల నుండి శ్రీ విష్ణుసహస్ర నామపారాయణము సాయం ఆరాధన, విశేష హోమములు, స్థాపనాయంత్ర క్షీరతర్పణములు, అవధార్యలు, మంత్రపుష్ప నీరాజనములు, నిత్యలఘు పూర్ణాహుతి, నివేధన, మంగళా శాసనము, చాత్మర, తీర్థప్రసాద గోష్టి. 15న మంగళవారం ఉ.గం. 6.30ల నుండి గం.8.30ల వరకునిత్య ఆరాధన, అర్చనలు, సేవాకాలం, బాలభోగము, ఉ.గం. 9.30ల నుండి విశేష హోమములు, పంచవింశతి కలశాభిషేకము, ప్రత్యేకముగా జలాధివాసము, నిత్య, లఘు పూర్ణాహుతి, నివేధన మంగళాశాసనములు, చాత్మర తీర్థ ప్రసాదగోష్టి. 16న బుధవారం ఉదయం నిత్యఆరాధన, అర్చనలు, సేవాకాలం, బాలభోగము, విశేషహోమములు, షోడషన్యాస, తత్వన్యాస కలన్యాస ప్రాణప్రతిష్ట హోమములు, మహాపూర్ణాహుతి, గర్తన్యాసము, రత్నన్యాసము, ఉ.గం.8.15లకు యాదాద్రి ప్రధాన అర్చకులు డాక్టర్ లక్ష్మీనరసింహా చార్యులు వారిచే అత్యంత శక్తివంతమైన యంత్రప్రతిష్ట, అష్టబంధనం ధ్వజస్థంభ ప్రాణప్రతిష్ట మహాకుంభాభిషేకము, దిష్టికుంభము, శాంతికళ్యాణం, నైవేద్యం మహాఅన్నదానము, ఋత్విక్ సన్మానం. ఈ ధ్వజస్థంభ ప్రతిష్ట మహోత్స కార్యక్రమానికి ఇల్లందు నియోజక వర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య, ధ్వజస్థంభ దాతలు డాక్టర్ పులిగోపాలరెడ్డి పులిప్రమీలరెడ్డి దంపతులు ముఖ్య అతిధులుగా హాజరుకానున్నారు. ఈధ్వజస్థంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో ప్రతిఒక్కరు భాగస్వాములై పాల్గొని తమవంతు కర్తవ్యంగా ధన, ధాన్య, వస్తు, శక్తి, భక్తి, యుక్తముగా సహాయ సహకారములు చేసి సమయమునకు విచ్చేసి శ్రీస్వామికృపా కటాక్షములకు ప్రాప్తులు కాగరలని కోరారు.

## శ్రీదత్తశేషసాయిబాబా వారి ఆలయంలో పుణ్యతిథి మహోత్సవం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం గ్రామంలో వెలసి ఉన్న శ్రీదత్తశేషసాయిబాబా మందిరంలో శనివారం శ్రీశిరిడి సాయిబాబా వారి పుణ్యతిథి మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహసిస్తున్నట్లు సాయిబాబా వారు మహాసమాధి చెందిన రోజున పుణ్యతిథి మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో శనివారం శ్రీదత్తశేషసాయిబాబా వారికి విశేష అర్చనలు నిర్వహిస్తున్నట్లు, ఉదయం 5 గంటలకు కాగడ హారతి, బాబా వారికి అభిషేకం, పుష్పాలతో బాబా వారి సమాధి అలంకరణ, సామూహిక అష్టోత్తర శతనామార్చన, మధ్యాహ్నా హారతి, అన్నప్రసాద కార్యక్రమం, సంధ్యాహారతి, పవళింపు హారతి, తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఈ మహోత్సవానికి అనేకమంది భక్తులు విచ్చేసి సాయిబాబా వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి బాబా వారి కృపకు పాత్రులవ్వాలని ఆలయ కమిటీ విజ్ఞప్తి చేసింది.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం

## కెజిబివి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరు కావాలి

-జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,అక్టోబర్11,ప్రభాతవార్త:

జిల్లాలో కస్తూర్భాగాంధీ బాలికల విద్యాలయంలో ఖాళీగా ఉన్న కాంట్రాక్ట్ అద్యాపక పోస్టులను భర్తీ చేయడానికి ఈ నెల 16న సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఉంటుందని జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్ తెలిపారు. జూలై 2023న నిర్వహించిన అర్హత పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఈ విద్యాసంవత్సరం 2024-25నందు ఖాళీగా ఉన్న స్పెషల్ ఆఫిసర్-1, పిజిసిఆర్‌టి-12, సిఆర్‌టి-13, పిఈటిలు-2 పోస్టులను కాంట్రాక్టు పద్ధతిలో భర్తీ చేయుటకు 1:3 మెరిట్ జాబితాలో ఉన్న అభ్యర్థుల వివరాలు ఈ నెల 15న ఐడివోసి జిల్లా విద్యాశాఖలో ప్రకటించడం జరుగుతుందన్నారు. 1:3జాబితాలో ఉన్న అభ్యర్థులు సర్టిఫికెట్ కొరకు ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో పాటు 1 సెట్ గెజిటెడ్ అటెస్టెడ్ జీరాక్స్ కాపిలతో 16న విద్యాశాఖ కార్యాలయంలో ఉదయం 10.30గంటలకు హాజరు కావాలని సూచించారు.

## ధరఖాస్తుల విచారణను త్వరితగతిన పూర్తిచేయాలి

-తహశీల్దారు సైదులు

మరిపెడ,అక్టోబర్11,ప్రభాతవార్త:



ఎల్‌ఆర్‌ఎస్ ధరఖాస్తుల విచారణను త్వరితగతిన పూర్తిచేయాలని మరిపెడ తహశీల్దారు దొడ్డారపు సైదులు సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం మండలంలోని అబ్బాయిపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని ఎల్‌ఆర్‌ఎస్ ధరఖాస్తుల విచారణను ఎంపివో సోమ్‌లాల్‌తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలో సుమారు 335ఎల్‌ఆర్‌ఎస్ ధరఖాస్తులు వచ్చాయని వీటిపై విచారణ చేపట్టి ప్రభుత్వానికి నివేదిక అందజేయాలన్నారు. ధరఖాస్తుదారులకు ముందుగా విచారణ తేదీలను తెలియజేయాలన్నారు. ఎల్‌ఆర్‌ఎస్ విచారణలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలన్నారు. ఈ విచారణలో ఎంపిడబ్ల్యూ యాదగిరి, జిపి కార్యదర్శి ఉమేష్, అజయ్, అశోక్ పాల్గొన్నారు.

## పాఖాలయేటిపై హైలెవల్‌బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

గార్ల, అక్టోబర్11 ప్రభాతవార్త:



గార్లమండల పరిధి రాంపురం గ్రామ సమీపాన ప్రవహిస్తున్న పాఖాల యేటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య, గార్ల సోసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి ముఖ్యకార్యదర్శి ఐపిఎస్ వి.శేషాద్రిని, తెలంగాణ రాష్ట్రప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్‌రెడ్డి,లను వేర్వేరుగా వారి కార్యాలయాల్లో వారు మర్యాదపూర్వకంగా కలుసుకొని వినతి పత్రాలను అందించి కోరారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతు రోడ్లు భవనాల శాఖ నుండి నిధులు మంజూరు చేసి హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరారు. అందుకు వారు సానుకూలంగా స్పందించి త్వరలోనే పాఖాల యేటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ తెలిపారు.

## గ్రామ దేవతల దీవెనలే ప్రజలకు రక్షణ కవచం : ఎంపి కావ్య

నెల్లికుదురు, అక్టోబర్ 11,(ప్రభాతవార్త



గ్రామపొలిమెర్లలో ఉండి గ్రామాలను,గ్రామ ప్రజలను చల్లంగా చూసే చల్లని తల్లుల దీవెనలే ప్రజలకు రక్షణ కవచం అని వరంగల్ ఎంపి కడియం కావ్య అన్నారు.శుక్రవారం మండలంలోని ఎర్రబెల్లిగూడెం గ్రామంలో ఆమె మాతృమూర్తి కడియం వినయరాణి స్వగ్రామమైన ఎర్రబెల్లిగూడెంలో వారి సహోదరులు ఏర్పాటు చేసిన గ్రామదేవతల పండుగకు హాజరై ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం ఎంపి మాట్లాడుతూ...సిఎం రేవంత్‌రెడ్డి సారధ్యంలోని ప్రభుత్వం ప్రజాసంక్షేమం కోసం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు.ప్రజాసంక్షేమమే లక్ష్యంగా పనిచేసే మాజీ ఉప ముఖ్యమంత్రి,ప్రస్తుత స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆశీస్సులతో జిల్లాను అన్ని రంగాల్లో అభివేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు జిలుకర శ్రీనాథ్,జిలుకర సాంబమూర్తితోపాటు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## దసరా శుభాకాంక్షలు

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

భద్రాచలం, ప్రభాతవార్త :

హిందువుల ముఖ్యమైన పండుగ, ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుంచి ఆశ్వయుజ శుద్ధ నవమి వరకు తొమ్మిది రోజులు దేవీ నవరాత్రులు పదవ రోజు విజయదశమి (దసరా)ను భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండుగ అని, ఏజెన్సీ ఏరియాలో గిరిజనులకు, గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు సేవలందిస్తున్న ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, ఆదివాసీ గిరిజనులుక విద్యార్థిని, విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు ఐటిడిఏ కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులకు, సిబ్బందికి అందరికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. హిందూ సాంప్రదాయం ప్రకారం భక్తి శ్రద్ధలో నియమ నిష్టలతో ఇంటిల్లిపాది జరుపుకునే పండుగ దసరా అని, తొమ్మిది రోజుల పాటు దుర్గాదేవిని వివిధ రకాల శక్తి రూపాయలతో అలంకరణ చేసి పూజలు చేస్తారని, పదవ రోజు కుటుంబం అంతా కలిసి ఆనందంగా దసరా పండుగ జరుపుకుంటారని అన్నారు. తెలంగాణ పల్లెల్లోని పెద్దలు చెప్పిన చరిత్ర ప్రకారం రాముడు రావణుడిపై గెలిచిన సందర్భమే కాక, పాండవులు వనవాసం వెళ్తూ జమ్మి చెట్టుపై తమ ఆయుధాలను తిరిగి తీసుకున్న రోజు అని, జగన్మాత అయిన దుర్గాదేవి మహిషాసురుడు అనే రాక్షసుడితో తొమ్మిది రాత్రులు యుద్ధం చేసి అతనిని వధించి జయాన్ని పొందిన సందర్భంగా పదో రోజు ప్రజలంతా సంతోషంతో దసరా పండుగ జరుపుకుంటారని ఆయన అన్నారు. ఆదివాసీ మారుమూల గిరిజన ప్రాంతాలలో ఉండే గిరిజన కుటుంబాలు చాలా ఘనంగా సంతోషంగా పండుగ జరుపుకోవాలని, అలాగే గిరిజనులందరూ సుఖశాంతులతో ఉండాలని కోరుతూ, మరి ఒకసారి అందరికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు.

## మహిషాసురమర్ధిని అలంకారంలో అమ్మవారి దర్శనం

సారపాక, ప్రభాతవార్త :

బూర్గం పహాడ్ మండలంలోని సారపాకలో సాకేతపురి వర్తకసంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీదేవీ 19వ సంవత్సరం దసరా ఉత్సవాలలో భాగంగా శుక్రవారం శ్రీకనకదుర్గ అమ్మవారు మహిషాసురమర్ధిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రముఖ కాంట్రాక్టర్, సంఘ సేవకుడు పాకాల దుర్గాప్రసాద్, లక్ష్మీ దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం ఊరేగింపులో పాల్గొనే స్త్రీలకు సుమారు 68 మందికి పసుపు, కుంకుమ, గాజులు, చీరలను పంపిణీ చేశారు. సాయంత్రం 6 గంటల నుంచి ప్రత్యేక పూజలు, 7 గంటల నుంచి 10 గంటల వరకు అమ్మవారికి పడిపూజలో పాల్గొన్న భక్తులందరికి వీరాంజనేయులు అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం పాకాల దుర్గాప్రసాద్ దంపతులను దసరా ఉత్సవ కమిటీ సభ్యులు, అధ్యక్ష, క్యాదర్షులు ఎం.వీ.సుబ్రహ్మణ్యం, వై.కామేశ్వరరావు, వై.వీ.రమణ, సిలువేరు వీరాంజనేయులు, గోపి, కిషోర్‌బాబు, మహిళా భక్తులు, దంపతులకు చిరుసత్కారం చేసి జ్ఞాపికను అందజేశారు.

## నిజరూపాలంకరణలో దర్శనమిచ్చిన శ్రీమహాలక్ష్మి అమ్మవారు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంకు సమీపంలోని బ్రాహ్మణవీధిలో ఏర్పాటు చేసిన శ్రీమహాలక్ష్మి అమ్మవారి మండపం వద్ద శ్రీదేవీశరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత ఘనంగా జరుగుతున్నారు. ఈ సందర్భంగా అమ్మవారు శుక్రవారం నిజరూపాలంకరణలో అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మహాలక్ష్మి అలంకారంలో ఉన్న అమ్మవారిని భక్తుల కన్నులవిందుగా దర్శించుకుని కోరికలను తీర్చమని వేడుకున్నారు. అదేవిధంగా మహిళా భక్తులు అమ్మవారి ముందు సామూహిక కుంకుమపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండప కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిషాసురమర్ధిని అలంకారంలో భక్తులను దీవించిన అమ్మవారు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని పాత మార్కెట్‌లో పాతమార్కెట్ వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీకనకదుర్గమ్మ మండపం వద్ద శ్రీదేవీశరన్నవరాత్రి మహోత్సవాలు కన్నులవిందుగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా కనకదుర్గమ్మ వారు శుక్రవారం మహిషాసురమర్ధిని అలంకారంలో భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. పలువురు దంపతులు పీటలపై కూర్చొని అమ్మవారికి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రతి రోజు నిత్యాన్నదానం జరపడం విశేషం. కావున శుక్రవారం జరిగిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు అమ్మవారి అన్నప్రసాదాన్ని స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. అదేవిధంగా శ్రీవేంకటేశ్వర కాలనీ భద్రాచలంలో వేంచేసి ఉన్న శ్రీఉమా సమేత రామలింగేశ్వర స్వామి వారి దేవాలయంలో గల శ్రీఉమా దేవీ శరన్నవరాత్రుల్లో భాగంగా అమ్మవారు శ్రీమహిషాసురమర్ధిని దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భవాని మాలధారులు, భక్తులు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మ వారి మండపం వద్ద అన్నదానం

భద్రాచలంటౌన్, అక్టోబర్11,ప్రభాతవార్త:



భద్రాచలం పట్టణం లోని భగవాన్‌దాస్ కాలనీలోని శ్రీరామ గణేష్ ఉత్సవ కమిటీ భగవాన్‌దాస్ కాలనీలో శ్రీదేవీ నవరాత్రుల్లో భాగంగా శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దుర్గాదేవి మహిషాసురమర్ధినిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. పలువురు దంపతులు పీటలపై కూర్చొని పూజా కార్యక్రమాలను చేపట్టారు. అన్నదానానికి ముందు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి పూజల్లో పాల్గొని దుర్గాదేవి కృపకు పాత్రులయ్యారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని మండప గౌరవ అధ్యక్షుడు గాదె మాధవరెడ్డి ప్రారంభించారు. అన్నదానంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**తొర్రూరు వార్త**

## మృతదేహానికి మాజీ ఎమ్మెల్యే నివాళ్ళు

చిన్నగూడూరు,అక్టోబర్11,ప్రభాతవార్త



మండలకేంద్రానికి చెందిన ఆర్.ఎం.పి వైద్యుడు షేక్ అబ్బాస్ అనారోగ్యంతో శుక్రవారం మరణించాడు.విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అబ్బాస్ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళ్ళర్పించారు.ఆయన వెంట ఎం.డి అయూబ్‌పాషా, దారాసింగ్, బాదావత్ సురేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## యక్షగాన నాటక ప్రదర్శన

చిన్నగూడూరు,అక్టోబర్11,ప్రభాతవార్త



సద్దుల బతుకమ్మ, దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం రాత్రి చంద్రహాస చర్సిత నాటకాన్ని ప్రదర్శించారు. కనమరుగవుతున్న కళలను భవిష్యత్ తరాలకు తెలియజేయడానికి గ్రామంలోని రామాలయంలో మండలకేంద్రంలోని కళాబృందంచే ఈ నాటక ప్రదర్శన నిర్వహించారు. గ్రామంలోని పెద్దలు, దాతల సహకారంతో ఈ నాటకాన్ని ప్రదర్శించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఇందులో జక్కి వీరన్న, చంద్రయ్య, గాడిపెల్లి యాదగిరి, శ్రీను, రవి, జగన్‌లు వేషాధారణతో ప్రజలను ఆకట్టుకున్నారు.ప్రజలు చంద్రహాస చరిత్ర నాటకాన్ని ఆసక్తిగా తిలకించారు.ఈ కార్యక్రమంలో జక్కి నాగేశ్వర్‌రావు,దుంపల శ్రీను,మండల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వదినే,మరదలుకు ప్రభుత్వం ఉద్యోగం

ఇనుగుర్తి,అక్టోబర్ 11, ప్రభాతవార్త

మండలంలోని చిన్ననాగారం,చిన్నముప్పారం గ్రామంలో ఇటీవల ప్రకటించిన డీఎస్సీలో ఉత్తీర్ణులై సిఎం రేవంత్‌రెడ్డిచే హైద్రాబాద్ ఎల్బీస్టేడియంలో నిర్వహించిన వేదికలో వదినే,మరదలు ఇరువురు ప్రభుత్వ ఉద్యోగులుగా నియామక పత్రాలను అందుకున్నారు.వీరిలో కొయ్యేడి పావణి కేసముద్రం మండల కస్తూర్బాగాంధీ కళాశాలలో సిఆర్‌పిగా విధులు నిర్వహిస్తుండగా,డిఎస్సీలో స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించారు.మరోకరైన కొయ్యేడి సాయి ప్రసన్న ఎస్జీటీ ఉపాధ్యాయులుగా ఉద్యోగం సాధించారు.కాగ వీరిరువురు ఒకే కుటుంబానికి చెందిన వారే కాక,వదినా మరదల్లు కావడం విశేషం.పట్టుదలతో వీరు ఉద్యోగాలు సాధించడం పట్ల గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు.

## టార్గెట్ డీఎస్సీ గ్రూప్ సురేష్‌కు అభినందనలు

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 11 :



మణుగూరు మండలం రామానుజవరంలో ఫిజికల్‌సైన్స్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న జి.సురేష్ టార్గెట్ డీఎస్సీ గ్రూప్‌ను ఏర్పాటుచేసి ఆన్‌లైన్‌లో ఉచితంగా కోచింగ్ ఇచ్చారు. ఈ కోచింగ్ తీసుకున్నవారిలో 50మంది ఇటీవల తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీలో ప్రభుత్వ కొలువు సాధించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు సురేష్‌కు అభినందనలు తెలిపారు.






# దొడ్డికొమురయ్య విగ్రహప్రతిష్టకు భూమిపూజ

*గూడూరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త*

గూడూరులో కురుమసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న తెలంగాణ రైతాంగ సాయుధపోరాట ఉద్యమంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య విగ్రహ ప్రతిష్టకు శుక్రవారం భూమి పూజ చేసారు. పట్టణంలోని జాతీయ రహదారి నుండి గొల్లగూడెం గ్రామానికి వెళ్లే రోడ్డు పక్కన ఈ విగ్రహం ఏర్పాటు చేసేందుకు కురుమ సంఘం ఉపక్రమించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మహబూబాబాద్ జిల్లా కురుమసంఘం అధ్యక్షుడు చీర అశోక్ శంకుస్థాపన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తిని నేటి తరానికి తెలియజేసే ఉద్దేశ్యంతోనే స్థానిక కురుమ ప్రముఖుల సహకారంతో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రముఖులు, రాజకీయ పార్టీల నాయకులు, కురుమ సంఘం మండల, జిల్లా నాయకులు, విగ్రహ నిర్మాణ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మహిషాసుర మర్ధినిగా దుర్గామాత

*గూడూరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త*

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 9వ రోజు శుక్రవారం అమ్మవారు మహిషాసుర మర్ధిని రూపంలో భక్తుల పూజలందుకున్నారు. స్థానిక శివాలయం, సాయిబాబా మందిరంలో, ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన మండపం వద్ద, మండలంలోని అయోధ్యాపురం, పొనుగోడు, తీగలవేణి గ్రామాల్లోని ఉత్సవ నిర్వహణ మండపాల్లో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహానికి నీలిరంగు చీర ధరింపజేసి పూజించారు. ఈ సందర్భంగా నిత్యపూజలతో పాటు నిర్వహించిన అష్టోత్తర శతనామావళి, కుంకుమపూజ, నవగ్రహపూజలు, హోమాలలో భక్తులు పాల్గొని అమ్మవారికి మొక్కుకున్నారు. శుక్రవారం నాటితో నవరాత్రులు ముగుస్తుండగా ఈనెల 13న దుర్గామాత విగ్రహాలను నిర్వాహకులు నీటి వనరుల్లో నిమజ్జనం చేయనున్నారు.



# గ్రామాల్లో దసరా క్రీడోత్సవాలు

*గూడూరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త*

దసరా పర్వదినం సందర్భంగా పలు గ్రామాలు క్రీడోత్సవాలకు వేదికలుగా మారాయి. ఆయా గ్రామాల్లోని యువజన సంఘాలు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఈ క్రీడోత్సవాలు నిర్వహిస్తున్నారు. గూడూరులో ఛత్రపతి శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఇప్పటికే కబడ్డీ క్రీడలు నిర్వహించగా రెండు రోజుల నుండి మట్టెవాడ గ్రామంలో ఉమ్మడి జిపి స్థాయిలో కబడ్డీ, క్యారమ్స్ క్రీడలు నిర్వహిస్తునే సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు కూడా ఏర్పాట్లు చేస్తున్నారు. అదేవిధంగా దామరవంచ గ్రామంలో అక్కడి ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కబడ్డీ క్రీడలు నిర్వహిస్తుండగా మండలంలోని నాయకపల్లి గ్రామంలో క్రికెట్ క్రీడోత్సవాలను ఉత్సాహభరితంగా నిర్వహిస్తున్నారు. మొత్తానికి దసరా వేడుకల నేపథ్యంలో ఆయా గ్రామాల్లోని క్రీడా మైదానాల్లో యువకుల సందడి కొనసాగుతోంది.



# యాదగిరీషుని సేవలో న్యాయమూర్తి బండారి శ్రీలత

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారిని శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా వనపర్తి జూనియర్ సివిల్ కోర్టు న్యాయవాది బండారి శ్రీలత తన కుటుంబ సభ్యులతో దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జడ్జి బండారి శ్రీలత బాలరాజు దంపతులను కుటుంబ సభ్యులను ఆలయ అధికారులు సాం(ప్ర)దాయంగా ఆలయం మర్యాదలతో స్వాగతం పలకగా అర్చక స్వాములు మంత్రోచ్చారణలు చేసారు. ప్రధాన ఆలయంలో ధ్వజస్తంభం దర్శించుకుని అనంతరం స్వయంభులకు విశేష పూజలు నిర్వహించారు. స్వయంభులను ప్రత్యేకంగా దర్శించుకొని జడ్జి శ్రీలత కుటుంబ సభ్యులు మొక్కులు చెల్లించుకున్నారు. అష్టోత్తర పూజలను నిర్వహించిన అర్చకులు ఆలయ ముఖ మంటపంలోని సువర్ణ పుష్పార్చన మూర్తుల వద్ద స్వర్ణపుష్పార్చన గావించారు. వేద ఆశీర్వచన మంటపంలో అర్చక బృందం మంత్రోచ్చారణలతో వేద ఆశీర్వచనం చేశారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు. శ్రీ స్వామివారి అభిషేక లడ్డు ప్రసాదాన్ని జడ్జికి అందించారు. ఈ కార్యక్రమంలో జడ్జి కుటుంబ సభ్యులు ఆకిరెడ్డి రమేష్ సరళ, శివ అభి ఇతర కుటుంబ సభ్యులు ఉన్నారు.

# టిపిసిసి అధ్యక్షుడిని కలిసిన సతీష్‌గౌడ్

*గూడూరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త*



తెలంగాణ పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌ను మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పిసిసి అధ్యక్షుడు పలు సూచనలు చేసారని సతీష్‌గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను గడపగడపకు తీసుకెళ్లడంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ముందు వరసలో ఉండాలని, పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కష్టపడి పని చేయాలని సూచించారని తెలిపారు.

# మేకల వీరన్నను సన్మానించిన యాదవసంఘం

*కేసముద్రం, అక్టోబర్ 11, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ఓబిసి చైర్మన్‌గా నియమితుడైన కేసముద్రం మండలానికి చెందిన మేకల వీరన్నయాదవ్‌ను స్థానిక యాదవసంఘం నాయకులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఓబిసి చైర్మన్‌గా వీరన్నను నియమించడం పట్ల వారు సిఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పలువురు సంఘ నాయకులు శుక్రవారం ఆయనను కలిసి శాలువాతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో బోళ్ల ముత్తయ్య, కుమార్, రాజశేఖర్, కృష్ణ, దుర్గేష్, కుమారస్వామి, ఉపేందర్‌లు పాల్గొన్నారు.



# మహిషాసుర మర్దినీ దేవీ అలంకారంలో అమ్మవారి దర్శనం

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



యాదాద్రి జిల్లా యాద వేంచేసి ఉన్న శ్రీయాదగిరి లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం అను బంధ ఆలయమైన శ్రీ పర్వతవర్ధినీ సమేత రామ లింగేశ్వర స్వామి ఆలయంలో శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో తొవి మ్మిదవ రోజు మహిషాసుర మర్దినీ దేవీ అలంకారంలో అమ్మవారి దర్శనం, ప్రాతఃకాల పూజ స్థాపితదేవత హవనం అర్చనలు, పారాయణములు, గాయత్రీ జపములు, లలిత సహస్రనామార్చన, మధ్యాహ్న పూజ నీరాజన మంత్రపుష్పములు తీర్థప్రసాద వితరణ జరిగింది. సాయంకాలం శ్రీదేవీ చతుషష్టి ఉపచార పూజ సహస్రనామార్చన నీరాజనం మంత్రపుష్పములు సువాసినీ పూజలు తీర్థ ప్రసాద వితరణ జరిగింది.

# ఎమ్మెల్యేకు చిత్రపటం అందజేత

*ఆలేరు ప్రభాతవార్త:*

ఆలేరు మున్సిపల్ 6వ వార్డు బహదూర్ పేటలో కృష్ణారెడ్డి నగర్‌లో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య శుక్రవారం బీటీ రోడ్డును స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ బహదూర్ పేట 6వ వార్డు గ్రామ శాఖ అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్, యువజన నాయకులు అంగడి ఆంజనేయులు ఎమ్మెల్యేలతో కూడిన చిత్రపటాన్ని అందజేశారు.

# గ్రామ పంచాయతీ సిబ్బందికి బట్టలు, చీరలు పంపిణీ చేసిన గౌటె లక్ష్మణ్

*రాజాపేట, అక్టోబర్ 11 ప్రభాతవార్త*

: రాజాపేట మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ సిబ్బందికి కాంగ్రెస్ నాయకులు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు గౌటె లక్ష్మణ్ శుక్రవారం బట్టలు, చీరలను అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా గౌటె లక్ష్మణ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బంది సేవలు వెలకట్టలేనివన్నారు. ఆరోగ్యాన్ని సైతం ఫణంగా పెట్టి గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేస్తూ ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా, గ్రామం పరిశుభ్రంగా ఉండే విధంగా నిత్యం శ్రమిస్తూ ఎనలేని సేవలు చేస్తున్నారని కొనియాడారు. తన వంతు బాధ్యతగా గ్రామ పంచాయతీ సిబ్బంది సేవలను గుర్తిస్తూ అభినందనలు తెలుపుతూ సత్కరిస్తున్నట్లు గౌటె లక్ష్మణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌటె లక్ష్మణ్ పద్మ దంపతులు, మిత్రులు తాజా మాజీ సర్పంచ్ ఆడెపు ఈశ్వరమ్మ, శ్రీశైలం దంపతులు, పూసరాజు, కనకయ్య, శ్రీకాంత్, కృష్ణ, సతీష్, అరుణ్, శివ, వంశీ, సాయి, గ్రామ పంచాయతీ సిబ్బంది రాము, మల్లేష్, యాదగిరి, కనకయ్య, నాగరాజు, లక్ష్మి నారాయణ, సత్తయ్య, చంద్రమ్మ, లక్ష్మి, దానమ్మ, రేణుక, చిత్తారమ్మ, వరలక్ష్మి, రవి, ఆనందం గ్రామ పెద్దలు పాల్గొన్నారు. తమ సేవలు, కష్టాన్ని గుర్తించిన గౌటె లక్ష్మణ్ సత్కరించడం పట్ల గ్రామ పంచాయతీ సిబ్బంది సంతోషం వ్యక్తం చేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# నేడు ‘దసరా’



## చెడుపై మంచి సాధించిన విజయం
## దుర్గామాత నవరాత్రోత్సవాల చివరిరోజు
## జమ్మిచెట్టుపూజ,రావణవద,మహిషాసుర రాక్షసుని వద
## పాండవుల విజయం,ఆయుద పూజలు
## విజయదశమి గురించి చెప్పుకునే విషయాల ప్రత్యేకం

నెల్లికుదురు,అక్టోబర్ 10,ప్రభాతవార్త

దసరా పండుగ అంటే ఏమిటీ ? ఈ పండుగను ఎందుకు జరుపుకోవాలి ? అసలు ఈ పండుగ విశిష్టత ఏమిటీ..అనే కొన్ని ప్రశ్నలు నేటితరం యువతీయువకుల నుంచి వినిపిస్తున్నాయి..కొంతమంది దసరా పండుగ అంటే సరధగా గడపడం..విందు చేసుకోవడం..ఇలా అనే ఫన్నీ అంశాలను చెబుతుంటారు.అయితే అసలు ఈ పండుగ వెనుక ఉన్న ఉద్దేశ్యం ఏమిటీ?దసర పండుగ చారిత్రక నేపథ్యం ఏంటి? పురణాల ద్వార పండితులు చెప్పె విషయాలను కొంత సమయం వెచ్చించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

హిందువులు జరుపుకునే ముఖ్యమైన పండుగల్లో దసరాకు ఎంతో ప్రాముఖ్యత ఉందని పురుణాలు చెబుతున్నాయి,అశ్వయుజ మాసంలో ఈ పండుగను పది రోజులు జరుపుకుంటారు. చెడుమీద మంచి సాధించిన విజయానికి గుర్తుగా దసరా పండుగను విజయ దశమి అని పిలుస్తారు.ముందు నవరాత్రులు దుర్గపూజ నిర్వహించడం అతదుపరి పదవరోజు అంటే దశమిరోజును ‘దసరా’గా నిర్వహించుకుంటామని చెబుతారు.దసరా పండుగ రోజులో రావణ వధ,జమ్మిచెట్టుకు పూజ చేయడం ఆచారంగా ఉందని,జగన్మాత దుర్గాదేవి మహిషాసురుడనే రాక్షసునితో 9రాత్రులు యుద్ధం చేసి అతనిని వధించి విజయాన్ని సాధించిన 10వ రోజున ప్రజలంతా సంతోషంతో పండుగ జరుపుకుంటారు.బ్రహ్మదేవుని వరాల వలన వరగర్వితుడైన మహిషాసురుడు దేవతలతో ఘోరమైన యుద్ధం చేసి వారిని ఓడించి ఇంద్రపదవి చేపట్టాడని ఆధ్యాత్మిక గ్రంధాలు చెబుతున్నాయని పండితుల మాట.

దుర్గాదేవి త్రిమూర్తుల అంశ

దేవేంద్రుడు త్రిమూర్తులతో మొరపెట్టుకొగా మహిషాసురునిపై వారిలో రగిలిన క్రోదాగ్ని ప్రకాశవంతమైన తేజముగా మారింది.త్రిముర్ల తేజము కేంద్రీకృతమై ఒక్క స్త్రీరూపమై జన్మించింది,శివుని తేజము ముఖముగా,విష్ణువు తేజము బాహులుగా,బ్రహ్మతేజము పాదాలుగా కలిగి మంగళమూర్తిగా అవతరించిన..దుర్గాదేవి 18బాహులను కలిగి,మెడకు శివుని శూలమును,విష్ణువు చక్రమును,ఇంద్రుడు వజ్రాయుధమును,వరుణ దేవుని పాశము,బ్రహ్మదేవుని అక్షమాల,హివవంతుని కమండలము,సింహాము‌ను వాహానంగా ఇచ్చారని ఇలా సర్వ దేవతల ఆయుధాలను సమకూర్చుకుని మహిషాసురుని సైన్యంతో తలపడి భీకరమైన యుద్దాన్ని చేసి మహిషుని సంహారించిన రోజును దసరా పర్వదినంగా.విజయ దశమిగా పిలుస్తుంటామనేది సాదారణం.

**విజయ దశమి ప్రత్యేకత,దసరా రోజు ఏమి చేయాలి :**

మండల కేంద్రానికి చెందిన బ్రాహ్మణులు,పండితులు వెల్కూచి చంద్రప్రకాష్‌శర్మ ‘ప్రభాతవార్త‘తో మాట్లాడుతూ.....విజయ దశమినాడు శ్రవణ నక్షత్రం ఉంటుందని,నక్షత్ర మండలంలో శ్రవణ నక్షత్రం చెవి ఆకారంలో ఉంటుంది,కనుక ఈ రోజున కొత్త పనులకు నాంది పలుకడం,జమ్మిచెట్టుకు పూజించడం లక్ష్మివరప్రదమని,ఎందుకంటే శమీ వృక్షంసువర్ణ వర్షం కురిపిస్తుందని శాస్త్రాల్లో ఉంది.అలాగే జమ్మి చెట్టు ఆకును ఇంట్లోని పూజస్దలంతో నగదు పెట్టెల్లో ఉంచుతే ధనవృద్ధి జరుగుతుందని నమ్మకం.విజయ దశమినాడు ఉదయాన్నే లేచి తలస్నానాలు చేసి,కొత్త బట్టలు ధరించి,మామిడి ఆకు,పూలతో తోరణాలు కట్టి ఇంటిని అలంకరించుకోవాలి,పిండి వంటలను ఆరగించిన అనంతరం సాయిత్రం అమ్మవారికి,జమ్మిచెట్టుకు పూజలు నిర్వహించిన జమ్మి ఆకును భద్రపర్చుకుని అనందంగా కుటుంబమంతా విజయ దశమి జరుపుకుంటారు.

**మండల కేంద్రంలో రావణాసూరుని వద ప్రత్యేక కార్యక్రమం**

చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దసరా రోజు దశకంతుడు రావణాసూరుని వదను జరుపుకోవడంలో బాగంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో దుర్గమ్మతల్లి నవరాత్రుల నిర్వాహకులు రావణాసూరుని వదకు సంబందించిన ఏర్పాట్లను బారీ స్దాయిలో చేపట్టారు.కాగ రావణవద కార్యక్రమాన్ని తిలకించడానికి మండల కేంద్రంతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తరలివచ్చి తిలకిచ్చే విదంగా విశాలంగా ఏర్పాట్లను కొనసాగించారు.కాగ రావణ వద కార్యక్రమం గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం ప్రత్యేక ఆకర్షనగా నిలువనుంది.

# ఆదివాసీ ప్రజలకు అండగా ఉండాలి

**ఆదివాసీ ప్రజల ప్రాణాలు బలిగొంటున్న మావోయిస్టుల కదలికలపై నిఘా పెంచాలి**

**ఫిర్యాదు దారుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలి వారికి కనీస అవసరాలు కల్పించాలి.**

**విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవు**

**జిల్లా ఎస్‌పి డా॥ శబరీష్, ఐపిఎస్**

వాజేడు, అక్టోబర్ 11, ప్రభాతవార్త :

ఈరోజు వార్షిక తనిఖీల్లో భాగంగా వాజేడు పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ డా॥ శబరీష్, ఐపిఎస్ గారు తనిఖీ చేసారు. స్టేషన్‌లోని రికార్డ్స్‌ను పరిశీలించి కేసుల నమోదు వాటి యొక్క స్థితి గతులను తెలుసుకొని పెండింగ్ కేసులను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది యొక్క కిట్ ఆర్టికల్స్ ఆయుధ సామాగ్రిని తనిఖీ చేశారు.

ఈ తనిఖీలో ఎస్పీ గారు సిబ్బందితో మాట్లాడుతూ....

బాధిత వ్యక్తుల నుంచి ఫిర్యాదును స్వీకరించిన అనంతరం వారికి వెంటనే రసీదు అందించాలని ఎఫ్ఐఆర్ నమోదు నిష్పక్షపాతంగా నిర్వహించాలని వాసిడి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివాసి ప్రజలు ఎక్కువ సంఖ్యలో ఉన్నందున వారికి చట్టాల పట్ల అవగాహన కల్పించాలని వారికి అండగా ఉండాలని మావోయిస్టు ప్రబంధ ప్రాంతమైనందున ప్రజల భద్రతనే ధ్యేయంగా పనిచేయాలని ఎస్పీ గారు తెలియజేశారు.

అనంతరంఎస్పీగారు పోలీస్ స్టేషన్ ఆవరణలో గల నమోదు కాబడని లేదా వదిలివేయబడిన వాహానాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీసు ఉద్యోగం అనేది బాధ్యతతో కూడుకున్నదని క్రమశిక్షణతో ఉద్యోగం చేయాలని విధులలో నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బంది యొక్క సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కార దిశగా ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ వెంకటాపురం బండారి కుమార్ వాజేడు ఎస్సై హరీష్, ఎస్ఐ 2 ఇమాన్యుయల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## రావణాసుర వధకు రావాలని మంత్రి సీతక్కకు ఆహ్వానం

**ములుగు, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** విజయ దశమి పర్వదినాన్ని పురస్కరించుకొని ములుగులో శనివారం నిర్వహించే రావణాసుర వధ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క ను ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గంద్రకోట కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం మంత్రి సీతక్క క్యాంపు కార్యాలయంలో శనివారం కలిశారు. గత 23 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న రావణాసుర వధ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సీతక్క అప్పటి జ్ఞాపకాలను కమిటీ సభ్యులతో పంచుకున్నారు.






## ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

మంత్రి కొండా సురేఖ



**పోచమ్మమైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 11, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రజలకు, జిల్లా ప్రజలకు రాష్ట్ర దేవాదాయ, అటవీ పర్యావరణ శాఖమంత్రి కొండా సురేఖ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, ఆనోందోత్స వాలతో పండుగజరుపుకోవాలని ఆకాంక్షించారు.

## నగర ప్రజలకు విజయ దశమి శుభాకాంక్షలు

నగర మేయర్ గుండు సుధారాణి

పోచమ్మమైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 11, ప్రభాతవార్త



నేడు విజయదశమి పర్వదినం సందర్భంగా నగర మేయర్ గుండు సుధారాణి నగరప్రజలకు శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లా డుతూ చెడుపై మంచి విజయం విశ్వాసాన్ని సూచిస్తుందని, అంతిమంగా మంచి శక్తులే విజయం సాధిస్తాయనే నమ్మకాన్ని దసరా పండుగ బలపరుస్తుందని మేయర్ తెలిపారు.

## ప్రజలకు విజయ దశమి శుభాకాంక్షలు

కలెక్టర్ డా.సత్యశారద

పోచమ్మమైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 11, ప్రభాతవార్త



వరంగల్ జిల్లా ప్రజలకు వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్యశారద దసరా శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు సుఖ సంతోషాలతో వర్థిల్లాలని, ఆనందోత్సవాలతో దసరా వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.